# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 2 - ఫిబ్రవరి - 2026 : పేజీలు 12


## అంగరంగ వైభవంగా... అంజన్న బ్రాహ్మ రథోత్సవం



- విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం
- రెండో రోజు కొన సాగిన బొబ్బిలి కుంట అంజన్న బ్రహ్మ రథోత్సవ వేడుకలు
- ఆలయంలో భక్తులుకు అన్నసంతర్పణ కార్యక్రమం

మిగతా 2లో

## హులికల్లులో మట్టి మాఫియా



- అరికట్టకపోతే న్యాయ పోరాటం
- బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాయలసీమ జోనల్ కన్వీనర్ చిందనూరు నాగరాజు

**అనంతపురం ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం డి.హిరేహాళ్ మండలం హులికల్లు చెరువు నుండి భారీ స్థాయిలో మట్టి దోపిడీకి సంబంధించి సోషల్ మీడియాలో ఊరు పేరు లేకుండా మట్టి దోపిడీని సమర్థించుకుంటూ సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టడం హాస్యాస్పదం అని బహు జన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జోనల్ కన్వీనర్ చిందనూరు నాగరాజు తప్పు పట్టారు. ఇది మట్టిదోపిడీదారులు తమ దోపిడీని సమర్ధించుకోవడానికి చేసిన కుట్ర ఎద్దేవా చేశారు. దయచేసి ప్రజలు మట్టిదోపిడీముఠాయొక్క దుర్బుద్ధిని అర్థం చేసుకోవాలని నేను చేసు కోవాలని హితవు పలికారు.మట్టి మాఫియా కు సంబంధించిన పూర్తి వివరాలను తాను తెలియజేస్తారని

మిగతా 2లో



# టీడీపీతోనే కురుబల గుర్తింపు...



- కురుబల అన్ని రంగాల్లో రాణించాలి
- విద్యతోనే కురుబల ఉన్నతి
- భక్త కనకదాసు విగ్రహావిష్కరణలో మంత్రి సవిత,ఎంపీ బీకే పార్ధసారథి

కురుబలను గుర్తించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, కురుబలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యమనిరాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి స్పష్టం చేశారు. సోమందేపల్లి మండల కేంద్రంలో కురుబల ఆరాధ్యదైవం శ్రీభక్తకనకదాసు విగ్రహాన్ని ఎంపీ బీకే పార్థసారథి, సీపీఐ జిల్లా అధ్యక్షుడు జగదీశ్, కేటి శ్రీధర్‌తో కలిసి మంత్రి విగ్రహాన్నిఆవిష్కరించారు. అంతక ముందు పట్టణంలోని కొత్తపల్లి క్రాస్ నుండి కనకదాసు విగ్రహం వరకు పెద్ద ఎత్తున వందలాది మంది మహిళలు జ్యోతుల మోస్తూ ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ కు తరలివచ్చారు. అంతకుమునుపు విగ్రహావిష్కరణకు విచ్చేసిన నాయుకులకు కొత్తపల్లి క్రాస్ వద్ద మండల కురవ సంఘం నాయుకులు గజమాలతో స్వాగతం పలికారు.అనంతరం డప్పు డ్రమ్ము వాయిద్యాలు, పెద్ద ఎత్తున బాణసంచా పేరుస్తూ సుమారు కిలోమీటర్ మేర భక్త కనకదాసు విగ్రహం వద్దకు ర్యాలీగా వేలాదిమంది మహిళలు కురువలు యువత తరలివచ్చారు. జయు జయు ధ్వానాల నడుమ విగ్రహావిష్కరణతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

**సోమందేపల్లిటౌన్ ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా కనకదాసు పేరిట జయ జయ ద్వారాలు మారుమోగిపోయాయి. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ బి కే పార్థసారథి,మంత్రి సవితమ్మ మాట్లాడుతూ కురుబ కులస్తులు విద్య, ఉద్యోగం, వ్యాపారం రాజకీయం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండాలన్నారు.కురుబ కులస్తుల చిరకాలంగా ఎదురుచూస్తున్న శ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారకంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించడానికి శాశ్వత జీవో కూడా విడుదల చేశామన్నారు. అదేవిధంగా గుడికట్ల పూజారుల గౌరవేతనం ధూప దీప నైవేద్యాలకు ,అందచేయబోతున్నామన్నారు. ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ద్వారా వివరాలు సేకరిస్తున్నామన్నారు. విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు. కురుబ, సామాజిక వర్గీయుంతా ఒక్కటేనని, వారంతా ఐక్యంగా

మిగతా 2లో



# ప్రజాధనంపై ఇంత నిర్లక్ష్యమా...!





- అభివృద్ధికి వాడాల్సిన సిమెంట్ బస్తాలు వృథా...
- సగములో ఆగిపోయిన అంగన్వాడి కేంద్రం..
- బిల్లులు కాజేసినట్లు అధికారిపై ఆరోపణలు..
- రూ. లక్షలు విలువైన పరికరాలు మూలకు చేరాయి

అభివృద్ధి పథకం కోసం నాడు నేడు పథకం కింద మంజూరైన నిధులు సర్వ శిక్ష అభియాన్ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం వృధాగా మారింది. రూ. లక్షలు మంజూరైన పక్క భవనం నిధులను ఆ శాఖ అధికారి కాజేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో భవనం పనులు సగంలోనే ఆగిపోయాయి. భవన నిర్మాణం కోసం మంజూరు చేసిన సుమారు 300 సిమెంట్ బస్తాలు గట్టిగా మారి నిరుపయోగంగా ఉన్నాయి.

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 1, మనం న్యూస్:** అప్పటి పాలకులు, ఆ శాఖ ఉన్నతాధికారులు పర్యవేక్షణ ఏ మాత్రం లేదని ఈ అంగనవాడి కేంద్రంమొండి గోడలే నిదర్శనం. ధర్మవరం మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామ పంచా యతీ లోనే బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి వైకాపా ప్రభుత్వంలో నాడు నేడు పనులు కింద నూతన అంగన్వాడి భవనం నిర్మాణం కోసంరూ. లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో కొంతమేర భవనం పనులు

మిగతా 2లో

## చంద్రబాబు పాలనలో ఆటవిక రాజ్యం



- పక్కా ప్లాన్‌తోనే అంబటి రాంబాబుపై టీడీపీ మూకల దాడి
- వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్ర మండిపాటు
- అంబటిపై హత్యాయత్నాన్ని ఖండిస్తూ యువజన విభాగం ఆధ్వర్యంలో అనంతలో నిరసన
- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన

**అనంతపురం, ఫిబ్రవరి 01, మనంన్యూస్ :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో ఆటవిక రాజ్యం కొనసాగుతోందని వైఎస్ ఆర్‌సీపీ యువజన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ మండిపడ్డారు. మాజీ మంత్రి అంబటి రాం బాబుపై టీడీపీ గూండాల హత్యా యత్నాన్ని నిరసిస్తూ ఆదివారం

మిగతా 2లో

## టీడీపీతోనే కురుబల గుర్తింపు...



ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే కనకదాసు విగ్రహాలతో పాటు 8 దాకా కళ్యాణ మండపాలు ఏర్పాటు చేశామన్నారు. విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు.అదేవిధంగా సోమందేపల్లి మండల కేంద్రంలో నిర్మించబోయే కనకదాసు కళ్యాణ మండపం కోసం నా సొంత నిధులతో 10 లక్షల రూపాయలు అందచేస్తానని మంత్రి సవితమ్మ తెలిపగ, ఏపీ పార్థసారథి ఎంపీ నిధుల కింద 70, 80 లక్షల దాకా అందజేస్తామన్నారు.సోమందేపల్లి కురుబ సంఘం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని 10వ తరగతిలో ఉత్తీర్ణులైన నిరుపేద కురుబ కుటుంబ కుటుంబాలకు కురుబ సంగం అండగా ఉండటం ఎంతో అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా కురబలంతా ఐకమత్యంతో ఉండాలని, ఏ రాజకీయ పార్టీలో ఉన్న వారిని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లాకురవ సంఘం నాయకులు, మాజీ జెడ్పిటిసి కురువ రామకృష్ణ, మాజీ కన్వీనర్ కురువ సిద్ద లింగప్ప , చాకర్లపల్లి కురువ శ్రీరాములు, మండల అధ్యక్షుడు కురువ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కురువ నారాయణ, మండల కార్యదర్శి కురువ శివ, బియ్యం కురువ రామకృష్ణ, కురువ సోమప్ప, ఉపాధ్యాయుడు కురువ గంగాధరప్ప, లతోపాటు వేలాదిమంది మహిళలు యువత కురువలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజాధనంపై ఇంత నిర్లక్ష్యమా...!

నిర్మాణం చేశారు.

**సిమెంటు బస్తాలు గడ్డకట్టిపోయాయి...** అంగన్వాడి భవనం నిర్మాణం కోసం తెచ్చిన 300 సిమెంటు బస్తాలు ప్రాథమిక పాఠశాల భవనములో నిల్వ చేశారు. పక్కా భవనానికి మంజూరు చేసిన సిమెంటు బస్తాలు వినియోగించకపోవడం వల్ల గడ్డకట్టి వృధాగా మారాయి. దీంతోపాటు విద్యార్థుల తరగతి గదిలో అసౌకర్యంగా ఉంచడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అపరిశుభ్రంగా ఉండటంవల్ల విష పురుగులు చేరే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బిల్లులు కాజేసినట్లు అధికారిపై ఆరోపణలు.. అంగన్వాడి కేంద్రం పనులు పునాదులు, పిల్లర్లు వేశారు. వీటికి సర్వ శిక్ష అభియాన్ ఏఈ బిల్లులు డ్రా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనులు పూర్తికాకనే పూర్తికాకనే బిల్లులు డ్రా చేయడం ఏంటి..? అని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. సిమెంటు, కడ్డీలు, కంకర వృధాగా వదిలేశారు. దీంతో అంగనవాడి పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.

విలువైన విద్యాసామగ్రి మూలకు చేరింది... అంగన్వాడి కేంద్రం చిన్నారుల కోసం మెరుగైన విద్యాభ్యాసం బోధన చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విలువైన విద్యా సామాగ్రి వృధాగా ఒక మూలకు చేర్చారు. దుమ్ము ధూళికిరూ.లక్షలుపెట్టి కొనుగోలుచేసినసాంకేతికసామగ్రి సర్వ శిక్ష అభియాన్ వృధాగా మారింది. పాలకులు, ఆ శాఖ ఉన్నతాధికారులు చొరవ చూపి ఆగిన పనులు ప్రారంభించడంతో పాటు వృధాగా మారిన సిమెంట్ బస్తాలకు బాధ్యత అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## మండలంలో దారుణ హత్య

**బొమ్మనహాల్ ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** మండలం లోని కొలగానహళ్లి సమీపంలో అదే గ్రామానికి చెందిన రమేష్ అనే వ్యక్తి ఆదివారం దారుణ హత్యకు గురయ్యాడు.సమాచారం అందుకున్న రూరల్ సిఐ వెంకటరమణ, బొమ్మనహాల్ ఎస్సై నభి రసూల్ ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.మృతుడు రమేష్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ మహిళ తో అక్రమ సంబంధం ఉండడం వల్లనే ఈ హత్య గురైనట్టు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రూరల్ సిఐ వెంకటరమణ తెలిపారు.ఇంకా పూర్తి వివరాలు పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

# అంగరంగ వైభవంగా... అంజన్న బ్రహ్మ రథోత్సవం

**కుందుర్పి, ఫిబ్రవరి 1 మనంన్యూస్ ;** మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బొబ్బిలి కుంట అంజన్న స్వామి బ్రహ్మ రథోత్సవం సోమవారం రాత్రి విశేష భక్తుల నడుమ బొబ్బిలి కుంట అంజన్న స్వామి బ్రహ్మ రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. అశేష భక్తజన సందోహం నడుమ రాత్రి 1గంట సమయంలో రథయాత్ర, ప్రారంభమై గ్రామ ప్రధాన వీధుల గుండా వైభవోపేతంగా కొనసాగింది.అంతక మునుపు వేదపండితులు మంత్రోచ్చారణ నడుమ రాధాంగ హోమం చేపట్టారు. రథోత్సవంకు వివిధ రకాల పూలమాలతో శోభాయ మానంగా అలంకరించారు. రథోత్సవంపైన అధిష్టించిన బొబ్బలికుంట ఆంజినేయ స్వామి పంచలోహ విగ్రహాన్ని కొలువు దీరగా భక్తులు భక్తిశ్రద్ధలతో



నియమనిష్ఠతో దర్శించికొన్నారు. గత నెల 31న ప్రారంభమైన అంజన్న బ్రహ్మోత్సవాలు ఈ నెల 3న ముగియనున్న నేపథ్యంలో సోమవారం నిర్వహించిన బ్రహ్మ రథోత్సవం జనులుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు తమ కోర్కెలు నెరవేరాలని ఆకాంక్షిస్తూ అరటికాయలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.స్థానిక గ్రామ బస్టాండ్ వద్ద నుంచి రథోత్సవం సందర్భంగా బొబ్బిలి అంజన్న స్వామి దర్శనం భక్తులకు మహా అనుభూతిని కలిగించింది. తద్వారా ఈ భజనలు, మంగళవాయిద్యాలు, జయ జయధ్వానాల మధ్య ధూళోత్సవరథయాత్రఉత్సవ శోభను సంతరించుకుంది. అపిలేపల్లి గ్రామంతా ఆధ్యాత్మికను శోభ పరిడిల్లేలావాతావరణంతోపరవశించి, భక్తులు కుటుంబసమేతంగాపాల్గొని పుణ్యఫలాలు పొందారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో భక్తులు తరలి వచ్చేలా పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీఆధ్వర్యంలోఅన్నసంతర్పణ, తీర్థ ప్రసాదాలు పంచిపెట్టేకార్యక్రమంచేపట్టారు. ఈ జాతరలో ఎలాంటిఅవిధఅవాంఛనీయసంఘటనలుచోటు చేసుకోకుండాపోలీసులుగట్టిబందోబస్తు నిర్వహించారు.

# చంద్రబాబు పాలనలో ఆటవిక రాజ్యం

వైఎస్ఆర్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాకే చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల లడ్డూ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేలా కూటమి నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ సిట్ పేర్కొన్న వాస్తవాలను వక్రీకరిస్తూ ఫ్లెక్సీలు వేశారని, ఇదే విషయాన్ని అంబటి రాంబాబు ప్రశ్నిస్తే ఆయన్ను హతమార్చాలని చూశారన్నారు. ముందుగానే కట్టెలు, రాడ్లను పెట్టుకుని దాడి చేశారని తెలిపారు. ఈ సమయంలో అక్కడ తనను దూషించిన వారిపై అంబటి రాంబాబు ఆగ్రహంతో కొన్ని వ్యాఖ్యలు చేశారని, ఆ తర్వాత క్షమాపణ కూడా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అంబటిపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో అంబటి రాంబాబు బలమైన కాపు నేత అని, ప్రజల పక్షాన నిలుస్తూ నిత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటారన్నారు. అలాంటి నాయకుడిని అంతం చేయడానికి అంతా ప్లాన్ ప్రకారమే దాడి జరిగిందని చెప్పారు. దాడులను అడ్డుకోవాల్సిన పోలీసులే టీడీపీ నాయకులకు రక్షణగా నిలిచారని తెలిపారు. వైఎస్ జగన్‌ను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజల నుంచి దూరం చేయాలన్న ఆలోచనతోనే ఇదంతా జరుగుతోందన్నారు. ఇలాంటి ఘటనలు ఎన్ని జరిగినా వెనకడుగు వేసేది లేదని, ప్రజలకు వాస్తవాలు ఏమిటో తెలియజేస్తామన్నారు. అంబటి రాంబాబుపై హత్యాయత్నం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రాజేష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, నగర అధ్యక్షుడు సతీష్, ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఖాదర్, యువజన విభాగం నగర ఉపాధ్యక్షులు వినీత్, ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శులు మైను, బ్రహ్మానందరెడ్డి, నగర కార్యదర్శులు హర్ష, నాగార్జున, మసూద్, వేణుగోపాల్, ప్రసన్న, నగేష్, యువజన విభాగం కమిటీ సభ్యులు రాంభూపాల్‌రెడ్డి, రెడ్డి షాహిద్, మణికంఠ, రోహిత్, నాయకులు హరి, కోదూరు రాము, ఆర్యవర్ధన్, జిల్లా కమిటీ సభ్యుడు సోహిల్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# హులికల్లులో మట్టి మాఫియా

చింతలూరు నాగరాజు ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు. తాను చిన్న నీటి పారుదల శాఖ డి. ఈ.తో మాట్లాడడం జరిగింది, అలాగే నీటిపారుదల శాఖ ఎస్.ఈ.తో కూడా మాట్లాడడం జరిగింది. దాన్ని బట్టి సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు పూర్తిగా భోగస్ అని తేలింది అని చిందనూరు నాగరాజు అన్నారు. ప్రకటన విడుదల చేసినటువంటి వ్యక్తి ఎవరు, అతని పేరు ఏమిటి అతనికీ డిఎంసి సంస్థకీ సంబంధం ఏమిటి, ఏ అధికారంతో అతను ప్రకటన విడుదల చేశాడు, డిఎంసి సంస్థలో అతని హోదా ఏమిటి అనే వివరాలు లేకుండా ప్రకటన విడుదల చేయడాన్ని బట్టి ఇది పూర్తిగా ఒక బోగస్ ప్రకటన అని తేలిపోయిందని చిందనూరు పేర్కొన్నారు. ఆర్ అండ్ బి శాఖ ఎస్.ఈ రోడ్డు వేయడానికి మాత్రం అనుమతులు ఇచ్చారు కానీ ఆ రోడ్డుకు కావలసిన మట్టిని చెరువు నుండి దోపిడీ చేయడానికి అనుమతి ఇవ్వలేదు. ప్రస్తుతం ఉన్న నియమ నిబంధనల ప్రకారం చెరువులో పూడిక తీయ దానికి మాత్రం అది కూడా ఆ మట్టిని రైతుల పొలాలకు తరలించడానికి మాత్రమే అవకాశం ఉంది. రైతులకు అవసరమైతే ప్రభుత్వం నిర్ణయించిన రుసుము చెల్లించి పూడిక మట్టిని తమ పొలాలకు తరలించుకోవచ్చు. పూడికకు మించి ఒక ఇంచు కూడా చెరువుని తవ్వడానికి ఎలాంటి అవకాశం లేదు. పూడిక తీసిన మట్టి బంక బంకగా ఉండి అది రోడ్డుకు పనికిరాదు ఇది అందరికీ తెలిసిన విషయము. రోడ్డు వేయడానికి గ్రావెల్ అవసరమైతే లోతుగా తవ్వి మట్టిని తీసుకోవలసి వస్తుంది కానీ చెరువులో పూడిక లెవెల్ తప్ప అంతకన్నా ఎక్కువ తవ్వడానికి అవకాశం లేదు అలా తవ్వితే అది చట్టరీత్యా



నేరము.మట్టి దోపిడీ చేస్తున్న ముఠా ఇంకొక పెద్ద డ్రామా ఆడుతున్నారు. మట్టి తీసుకున్నందుకు ప్రభుత్వం సీనరేజ్ చార్జీలు పట్టుకుంటుందని అందువల్ల తను మట్టిని తరలిస్తున్నామని వితండ వాదం చేస్తున్నారు అని చిందనూరు నాగరాజు అన్నారు. సీనరేజీ చార్జీలు కేవలం ప్రభుత్వానికి చెల్లించవలసిన రాయల్టీ మాత్రమే అంతే కానీ అది మట్టికి రేటు కాదు, ఒక వస్తువు విలువ వేరే ఉంటుంది దానిపై చెల్లించాల్సిన పన్ను వేరే ఉంటుంది, పన్ను చెల్లించినంత మాత్రం వస్తువు విలువ కట్టినట్లు కాదు? మట్టికి పన్ను మాత్రమే కడితే మట్టికి రేటు కట్టేది ఎవరు ? వెయ్యి రూపాయల వస్తువుపై వంద రూపాయలు పన్నులు మాత్రం చెల్లిస్తే ఆ వస్తువును తీసుకొని పోవచ్చా? కాంట్రాక్టర్ రోడ్డు వేయడానికి మట్టి రేటు, దానిపై



రాయల్టీ, దానిని ఉన్న చోట నుంచి రోడ్డు వేసే చోట వరకు తరలించేందుకు ఎంత దూరం ఉందో లెక్క వేసి దానికి అయ్యే రవాణా ఖర్చులు మొత్తం చెల్లిస్తారు అలాంటప్పుడు కేవలం రాయల్టీ లేదా సినరేజీ మాత్రం కట్టి, మట్టిని దొంగతనం చేసి దోచేస్తారంటే అది కుదరదు? దొంగతనం చేసిన వస్తువు రేటు ఎంతైనా పర్వాలేదు దానిపైన కేవలం పన్నులు కట్టేస్తే దొంగ తనంమాఫీ అవుతుందా? మీ కన్నా బుద్ధిమంతులు ఇంకెవరూ ఉండరా ఈ భూమి మీద? చివరికి మేము చెప్పదలుచుకున్నది ఏమిటంటే చెరువు నుంచి పూడిక తీసిన మట్టిని మాత్రం రైతులు తరలించుకోవచ్చు అది తప్ప ఇతరత్రా చెరువును తవ్వడానికి అవకాశం లేదు, చెరువు పూడిక తీసిన మట్టి రోడ్డుకు పనికిరాదు, లోతుకు తవ్వడానికి అవకాశం లేదు అంటే దీనిని బట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులో మట్టి తవ్వడానికి అనుమతులు ఇవ్వడానికి ఎవ్వరికీ ఎలాంటి అధికారం లేదు. అలా ఏమైనా అక్రమంగా అను మతులు ఇచ్చి ఉంటే వాళ్ళు జైలుకు పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎవరైనాఅనుమతిఇచ్చి ఉంటే అనుమతి పత్రాలను ముందు చూపించి తర్వాత మాట్లాడవలసినది. కాంట్రాక్టర్లు అనవసరమైన పోస్టులు సోషల్ మీడియాలో పెట్టి రాజకీయ నాయకులకే రాజకీయ పాటలు నేర్పించవలసిన అవసరం లేదు.ఇకపై మట్టి దోపిడీ ఇలాగే కొనసాగితే తప్పకుండా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లేదా గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించి అటు అవకాశం కల్పించిన అధికారుల పైన ఇటు మట్టి దోపిడీ చేసిన కాంట్రాక్టర్ల పైన కూడా కేసులు వేయడం జరుగుతుందని బహుజన సమాజ్ పార్టీ తరఫున సిందనూరు నాగరాజు హెచ్చరించారు.

# సిఎం చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి

▪ అగళిలో మాజీ మంత్రి అంబాటి రాంబాబు దిష్టి బొమ్మ దహనం ▪ జడ్పీటీసీ సింగల్ విండో అధ్యక్షుడు మండల కన్వీనర్‌లు



**అగళి, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల దుర్భాషలైన పదజాలంతో దుషించిన వైసిపి మాజీ మంత్రి అంబాటి రాంబాబు సిఎం కు వెంటనే క్షమాపణ చెప్పాలని అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆచారి, సింగల్ విండో అధ్యక్షుడు కుమార్ స్వామి, టిడిపి మండల కన్వీనర్ మధుడి తిప్పేస్వామిలు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రమైన అగళి పట్టణంలో టిడిపి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి మాజీ మంత్రి అంబాటి రాంబాబు దిష్టి బొమ్మనును చెప్పులతో చితక బాధి పెట్రోల్ పోసి నిప్పంటించి దహనం చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధికారం కోల్పోవడంతో ఆ పార్టీ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డికి పిచ్చిపట్టి ఇలా అంబోతు లాంటి అంబాటి రాంబాబుతో సిఎం చంద్రబాబు పై తీవ్ర పదజాలంతో, సర్వ సమాజం తల దించుకునే లా బూతులు బాషతో మాట్లాడించడం దుర్మార్గమన్నారు.వైసిపి పాలనలో కలియుగ దైవం శ్రీ వారి ప్రసాదం లడ్డులో జంతువుల అవశేషాలతో కల్తీ చేసారని పోరెన్సీ ల్యాబ్ లో తేలిపోయినప్పటికి కూడా దాన్ని కప్పి పుచ్చుకోవడానికి సిఎం చంద్రబాబు పై రుద్దడానికి అంబాటి తీవ్ర పదజాలంతో మాట్లాడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్,టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ కసాపురం శివకుమార్, అగళి మాజీ సర్పంచ్ రవికుమార్ ఆచారి,తదితరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## డివిజన్ స్థాయి అవార్డుతో మరింత బాధ్యతగా పనిచేస్తా

నల్లగుట్లపల్లి బి.పి.ఎం నరసింహులు

**ఓడి చెరువు, జనవరి 1 మనం న్యూస్ :** పోస్టల్ శాఖ ఆర్పీఎల్ఐ, పిఎల్ఐ ఇన్సూరెన్సు పాలసీలను అత్యధికంగా చేయించండంతో హిందూపురండివిజన్ స్థాయిలో తనకు ప్రథమ స్థానం అవార్డు నావృత్తిపట్ల మరింత భాధ్యతగా పని చేస్తానని నల్లగుట్టపల్లి బిపిఎం నరసింహులు పేర్కొన్నారు. హిందూ పురం పోస్టల్ కార్యాలయంలో ఏడి రవిశేఖర్, పోస్టల్ ఎస్పీ రెడ్డి బాషా,ఏఎస్పీ శ్రీనివాసరావు చేతులు మీదుగా అవార్డుల ప్రధానోత్సవాల కార్యక్రమం ఘణంగా జరిగింది. ఈసందర్బంగా సిపిఎంజీ ఏడి రవిశేఖర్, ఎస్పీ రెడ్డిబాష మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పోస్టల్ ఇన్సూరెన్స్ బీమా పథకాలను ప్రజ లకు మరింతగా అవగాహన కల్పించాలన్నారు. తద్వారా ప్రజలు పోస్టల్ సేవలను వినియోగించు కునే విధంగా తమ సిబ్బంది నిత్యం అందు బాటులో ఉంటూ మంచి సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. ఓడిచెరువు బిఓ పరిధిలోని నల్లగుట్లపల్లి బిపిఎం నరసింహులు బాగా కష్టపడి పని చేయడంతో అవార్డు దక్కిం దన్నారు. ఇతన్ని ఆదర్శంగా తీసుకొని హిందూ పూరం సబ్ డివిజన్ పరిధిలోని పోస్టల్ క్షేత్రస్థాయి సిబ్బంది పనిచేయాలని సూచించారు.




# భక్తి శ్రద్ధలతో పాల పొంగుల కార్యక్రమం

▪ చెరువుకట్టతో పాటు పలు ఆలయాల వద్ద పాల పొంగుల పూజలు ▪ 2వ మాఘ ఆదివారం సందర్భంగా సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** మాఘ మాసం 2వ ఆదివారం సందర్భంగా ధర్మవరంలో పాలపొంగుల కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తెలుగు కాలమాణి ప్రకారం మాఘమాసం అత్యంత పవిత్రమైన మాసంగా చెబుతుంటారు. ప్రత్యేకించి సూర్య భగవానున్ని పూజిస్తూ ఈ మాసంలో నియమ నిష్టలతో ఉంటారు. ఇందులో భాగంగా 2వ ఆదివారం రోజు చెరువుకట్టతో పాటు పలు దేవాలయాలు, పుణ్య స్థలాల వద్ద పాలపొంగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ఉపవాసంతో చన్నీటి స్నానం చేసి మట్టి కుండలతో పాల పొంగుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదినారాయణ స్వామిని స్మరించుకుంటూ ఆవు పిడకలపై మట్టి కుండలు ఉంచి వెలిగిస్తారు. అందులో బియ్యం, పాలు, నెయ్యి వేసి పొంగిస్తారు. అనంతరం సూర్యభగవానునికి, పరమశివునికి, గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. నైవేద్యం సమర్పిస్తారు. ఆ తర్వాత మహిళలు ఉపవాసాలు విడిచారు. మాఘ మాసంలో పాలు పొంగించడం ఒక పవిత్రమైన సాంప్రదాయమని ఈ సందర్భంగా పండితులు తెలిపారు. ఇదిఐశ్వర్యం,శ్రేయస్సు ఆనందాన్ని సూచిస్తుందని చెప్పారు. కొత్త కుండలలో పాలు మరిగించి, అవి పొంగి పొర్లేలా చేయడం ద్వారా ఇంట్లో సుఖ సంతోషాలు పెరుగుతాయన్నారు. ఈ పాలు పొంగుల కార్యక్రమం, ముఖ్యంగా సూర్య భగవానుడికి అంకితం చేసిన రోజులలో, సౌభాగ్యానికి ప్రతీకగా ఉంటుందన్నారు.



# ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆలయం

▪ పద్మావతి డ్రీమ్ వ్యాలీ సౌజన్యముతో గుడి నిర్మాణం ▪ పచ్చదనంతో కళకళ... సేదతీరతున్న పాదాచారులు



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 1 మనంన్యూస్:** ధర్మవరం పట్టణ శివారన రేగాటపల్లి గ్రామానికి వెళ్లే రహదారి మార్గమధ్యన ఆహ్లాదకరమైన వాతావరణంలో శ్రీ వరసిద్ధి వినాయక ఆలయాన్ని పద్మావతి డ్రీమ్ వ్యాలీ సౌజన్యముతో సుందరంగా గుడిని నిర్మాణం చేశారు. ప్రతిరోజు పట్టణము నుంచి వాకింగ్ వెళ్తున్న ప్రజలు వరసిద్ధి వినాయక ఆలయం వద్ద పూజలు చేసుకున్నా అనంతరం.. గుడి వద్ద ఏర్పాటు చేసిన బెంచీలు వద్ద కాసేపు సేద తీరుతున్నారు. పట్టణంలో రోజురోజుకీ కాలుష్యం ఎక్కువగా ఉంటుంది. వీటివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందుల మధ్య జీవన విధానం కొనసాగిస్తున్నారు. దీంతో అధిక మంది పట్టణ ప్రజలు వాకింగ్ చేస్తూ స్వచ్ఛమైన గాలి కోసం శివారు ఉన్న ఆలయం వద్దకు వస్తున్నారు. పద్మావతి డ్రీమ్ వ్యాలీ వారు గుడి తో పాటు గుడి ముందు వివిధ రకాల పూల మొక్కలను, పచ్చని మొక్కలను నాటించారు.పచ్చని మొక్కలు పెంచడంతో కాలుష్యం లేకుండా నిర్మలమైన వాతావరణం అందుబాటు కావడంతో పాదాచారులు ఆనందం వ్యక్తం చేస్తూ... సూర్య కిరణాల వేడిమిటి బెంచీలపై కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు. కలుషితము లేని వాతావరణ మధ్య ఉల్లాసంగా.. ఉత్సాహంగా... ఉందని వాకింగ్ కు వెళ్తున్న ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రొళ్ల మండలంనకు కొత్తగా 5 బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరు

– టిడిపి మండల కన్వీనర్ జికె ఈరన్న



**రొళ్ల, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** రొళ్ల మండలంనకు కొత్తగా 5 బిఎస్ఎన్ఎల్ టవర్స్ మంజూరు అయ్యాయని రొళ్ల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జికె ఈరన్న తెలిపారు. ఆదివారం విలేకరులతో అయన మాట్లాడుతూరొళ్ల మం దలంలో కొన్ని గ్రామాలలో టెలికాం సేవలు లేక సతమతమవుతు న్నటువంటి తరుణంలో ఆ గ్రామ ప్రజలు, యువకులు అందరం కలిసి మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిల దృష్టికి తీసుకొని వెళ్లగా స్పందించిన వారు హిందూపురం పార్లమెంట్సభ్యులు బికె పార్థసారథి ద్వారా కేంద్ర టెలికం మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి తీసుకువెళ్లి రొళ్ల మండలంలోని టిడి పల్లి, జిజి హట్టి, అగ్రహారం,దాసప్పపాల్యం,పిల్లిగుండ్లగ్రామాలకుబిఎస్ఎన్ఎల్ టవర్స్ మంజూరు చేయించడంతో స్థలం పరిశీలించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజల తరపున ఎమ్మెల్యే, ఎంపి, మాజీ ఎమ్మెల్సీ, కేంద్ర మంత్రి లకు మండల కన్వీనర్ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసారు.

## రొళ్లలో కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంనకు రూ 50 లక్షల నిధుల మంజూరు

– రొళ్ల సింగల్విండో అధ్యక్షుడు దాసరెడ్డి




**రొళ్ల, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** మండల కేంద్రమైన రొళ్ల సింగల్ విండో కార్యాలయం ఆవరణంలో ముందు కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్ ల నిర్మాణంనకు ప్రభుత్వం రూ 50లక్షలు నిధులు మంజూరు చేసినట్లు స్థానిక సింగల్ విండో అధ్యక్షులు దాసరెడ్డి తెలిపారు. ఆదివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూరొళ్ల మండల కేంద్రంలో సింగల్ విండో కార్యాలయం దగ్గర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంనకు జిల్లా ఏ డిసీసీ బ్యాంకు నిధులతో కొత్తగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడం జరుగుతుందన్నారు. రూ 50 లక్షలు నిధులు మంజూరుకు కృషి చేసిన ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డికి అదేవిదంగా శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి లకు రొళ్ల మండల రైతంగం, ప్రజల తరపున ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్జికె ఈరన్న,సింగల్విండో డైరెక్టర్భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్హాపురి మహాలక్ష్మి సన్నిధిలో మంత్రి సవిత..

రథోత్సవంలో ప్రత్యేక పూజలు...

**సోమందేపల్లి టౌన్ ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** మండలం లోని మాగే చెరువుగ్రామంలోవెలిసిన కొల్హాపురి మహాలక్ష్మి రథోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జాతరలో మంత్రి సవిత పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి రథోత్సవంలో తాడును లాగి, అమ్మవారి కీర్తనల మధ్య ప్రతాన్ని గ్రామంలోని విధుల గుండా ముందుకు తీసుకెళ్లారు. ఈసందర్భంగా మంత్రి సవితమ్మ ను సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేష్,తెదేపా నాయకులు రామచంద్ర పూల మాల వేసి, శాలువా కప్పి స్వాగతం పలికారు.అమ్మవారి జ్యోతులు మోస్తున్న మహిళలతో కలసిమంత్రి జ్యోతిని మోస్తూ ఆలయమ్ చుట్టూ తిరిగారు. ఈ కార్యక్రమంలో హిందూ పురం పార్లమెంటు కార్యవర్గ సభ్యులు నీరు గంటి చంద్రశేఖర్,రాష్ట్ర ఉప్పర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేశులు, సోమందేపల్లి పట్టణ అధ్యక్షులు వడ్డే సూరి, చాకర్లపల్లి కురువ శ్రీరాములు,గోరంట్లమార్కెట్యార్డ్ అధ్యక్షులుశైలజ,సంజీవరెడ్డి,మా గేచెరువు సర్పంచ్నరసింహులు,శరత్చంద్ర,వడ్డేశివప్ప,శివశంకర్యాదవ్, సుభాన్, అనసూయ,వరలక్ష్మి,రామాంజినేయులు,రంగేపల్లినాగరాజు,మనోజ్ పాల్గొన్నారు.



## ఉదుగూరు శ్రీ కెంచ మాంభదేవికి ప్రత్యేక పూజలు

– దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి



**అమరాపురం,ఫిబ్రవరి 01,మనంన్యూస్:** అమరాపురం మండలం, ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటి వక్కలిగరా సోమేనళ్ళి జానకల్లు గోత్రంనకు చెందిన వారి ఇంటి దేవత శ్రీ కెంచమాంభ దేవికి మాఘ మాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి తెలిపారు. ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమంలోఈప్రాంతవాసులే కాక,కర్నాటకలోని వివిధ ప్రాంతాలనుంచిఅన్న దమ్ములు, అక్క చెల్లెమ్మలు,నెంటరు,కుల బంధువులు అధిక సంఖ్యలోగ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## హేమావతిలో శ్రీ సిద్దేశ్వర స్వామికి అత్యంత వైభవంగా మాఘ మాసం పౌర్ణమి పూజలు



**అమరాపురం, ఫిబ్రవరి 01,మనం న్యూస్:** అతి పురాతన మైన, నొళంబ రాజులు పాలించిన ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి వారికి మాఘమాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతభిషేకంలు నిర్వహించి వివిధ రకాల పూలు,పూలమాలలతో ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక, ఉమ్మడి అనంత పురముజిల్లా, కర్నాటకలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ద్యామలాంభ దేవికి మాఘమాస పౌర్ణమి ప్రత్యేక అలంకరణ పూజలు



**అమరాపురం,ఫిబ్రవరి 01,మనంన్యూస్:** కర్నాటకలోని చిత్రదుర్గ జిల్లా హిరేగుంటనూరు శ్రీ ద్యామలాంభ దేవికి మాఘ మాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక అలంకరణతో విశేష పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన పూజా రులు మంజునాథ్, పవన్ స్వాములు తెలిపారు. ఉదయం అమ్మ వారికి పంచామృతభిషేకం, కుంకుమర్చనలు జరిపి వివిధ రకాల పూలతో పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేసిమహామంగళహారతితీర్థ ప్రసాదం వితరణ చేశారు. దేవాలయం అభివృద్ధి కమిటీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక, కర్నాటకలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు,మడకశిర ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## శ్రీ ఆంజనేయ స్వామికి పున్నమి పూజలు




**గుడిబండ ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** గుడిబండ మండలం లోని హీరేతుర్పి గ్రామంలో పురాతన కాలం నాటి శ్రీ ఆంజనేయ స్వామికి ఆదివారం పున్నమి పూజలు నిర్వహించడం జరిగింది. నిత్య పూజలో భాగంగా అర్చకులు నవీన్ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి భక్తుల కొంగు బంగారంగా నిలిచి భక్తుల ఆరాధ్య దైవంగా విరాజిల్లుతున్నారు. రైతులు తమ పంట పొలాల్లో పంటలు వేయాలన్న, బోరుబావులు తవ్వాలన్న ఏ మంచి పనికైనా స్వామి అనుగ్రహం పొందనిదే ఏ పనులు కూడా చేయరు. అర్చకులు నవీన్ స్వామి శాస్త్రకంగా పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

# మంత్రాక్షత పనికిరానిదా?

– సనాతన ధర్మంలోని ప్రతి ఆచారం వెనుక శాస్త్రీయ లేదా ఆధ్యాత్మిక అర్థం ఉంది



**మడకశిర,ఫిబ్రవరి 01,మనంన్యూస్:** మంత్రాక్షత పనికి రాదా?సనాతన ధర్మంలోని ప్రతి ఆచారం వెనుక శాస్త్రీయ లేదా ఆధ్యాత్మిక అర్థం ఉంటున్నది జగమెరిగిన సత్యం. ఇదే విషయయమై పాఠకుల కోసం "మనం" ప్రత్యేక కథనం. పూజ, హవనలేదాఏదైనాశుభకార్యక్రమంలో 'మంత్రాక్షత' అత్యంత పవిత్రమైన పదార్థం.అక్షతాశ్చ సుధాశుభ్రాః కుంకుమేన విరాజితాఃమాయాదత్త ప్రీత్య గృహాణ పరమేశ్వరాఅమృతంలా స్వచ్ఛంగా, కుంకుమ, కుంకుమలతో అలంకరింపబడిన అక్షత దివ్యశక్తికి ప్రతీక. మంత్రాక్షత అంటే 'క్షయం లేనిది'.లేదా 'నాశనం లేనిది'. మంత్రాలు జపిస్తూ, దైవిక శక్తిని ప్రార్థిస్తూ దేవునికి పూర్తి బియ్యాన్ని అర్పించినప్పుడు, అది కేవలం గింజగానే మిగిలి పోదు, ఆశీర్వాద శక్తిగా మారుతుంది. మనం దానిని దేవునికి అర్పించినప్పుడు, మనం మన



అహాన్ని వదులుకుంటాము.పూజ ముగింపులో, పూజారులు లేదా స్వామీజీ భక్తుల తలలపై మంత్రాన్ని ఉంచడం లేదా భక్తులు దానిని దేవత పాదాల వద్ద సమర్పించడం ఒక సమగ్ర సంప్రదాయం.దీనికి సంబంధించి, పూజ్య పెజావర్ శ్రీ ఈ విషయంలో, గౌరవనీయులైన పెజావర్ శ్రీ, సీనియర్ యతిలతో జరిగిన ఒక చిరస్మరణీయ సంఘటన ఇక్కడ ప్రస్తావించదగినది. శ్రీ మా మద్దడ్డ లక్ష్మీ నరసింహ మఠానికి (నా తాతగారి ఇంటికి) వచ్చి, ఆశీర్వదించి, విశ్రాంతి తీసుకుంటున్నారు.తదుపరి కార్యక్రమం కోసం నేలపై పడిన అక్షత గింజలను నేను శుభ్రం చేస్తున్నాను. అప్పుడు, మంత్రాక్షత వాడకం గురించి నేను అతనిని అడిగినప్పుడు, అతను నాకు చాలా విలువైన చిట్కా ఇచ్చాడు. అక్షతను ఎలా ఉపయోగించాలి అక్షతను మితంగా వాడటం మంచిదని, భక్తితో నాలుగు గింజలు మాత్రమే వేస్తే సరిపోతుందని ఆయన సందేశం. బియ్యాన్ని అతిగా చిందించడం భక్తి కాదు, కానీ శాస్త్రాల కోరికలను మితంగా పాటించడం. ఆయన నన్ను ఒప్పించాడు.ఇటీవల, ఒక కంపెనీ సేల్స్ హెడ్ కూడాఇలాంటిఅర్థవంతమైన ప్రశ్నను లేవనెత్తారు. మంత్రాక్షల్లో బియ్యాన్ని ఉపయోగించ కుండా, పువ్వుల వేర్లను ఉపయోగించారు.కానీ మన గ్రంథాలు అక్షతను బియ్యంతో తయారు చేయాలని చెబుతున్నాయి. కావాలనుకుంటే, దానికి సమానమైన పూల మకరందాన్ని కలపవచ్చు. ఉపనిషత్తు "అన్నం న నింద్యత్ । తద్వ్రతం ।" (బియ్యం లేదా (ఆహారాన్ని వృధా చేయడం లేదా దుర్వినియోగం చేయడం అనుమతించబడదు.) మన సంస్కృతి ఆహారాన్ని 'పరబ్రహ్మ'గా చూస్తుంది కాబట్టి, దానిని చెత్తలా పారవేయడం లేదా చుట్టూ పడేయడం పాపంగా పరిగణించబడుతుంది.ఈ విషయంలో మనం సమతుల్యతను కాపాడు కోవడం ముఖ్యం. మంత్రాక్షను ఉపయోగిస్తున్నప్పుడు గుప్పెడు ధాన్యాలను పోయడానికి బదులుగా, కొన్ని ధాన్యాలను మాత్రమే శ్రద్ధగా ఉపయోగించడం ద్వారా, సంప్రదాయం సంరక్షించబడుతుంది



మరియు ఆహారం వృధా అవుతుంది. అతి ముఖ్యంగా, పూజ ముగిసిన తర్వాత ఈ బియ్యాన్ని మనం ఎలా పారవేస్తాము అనేది ముఖ్యం. మంత్రాక్షను ఆహారం కోసం ఉపయోగించ లేకపోయినా, దానిని ప్రకృతిలోని ఇతర జీవులకు ఆహారంగా ఇవ్వవచ్చు.ఆలయ ప్రాంగణంలో ఈ బియ్యాన్ని ఆలయ ప్రాంగణంలో లేదా ఇంటి బయట శుభ్రమైన ప్రదేశంలో ఉంచితే, అది చీమలు, పక్షులు మరియు ఇతర చిన్న కీటకాలకు మంచి ఆహారంగా మారుతుంది. ఇది 'భూత యజ్ఞం'లో ఒక భాగం. ఇలా చేయడం ద్వారా, బియ్యం ఇది వృధా చేయకుండా మరొక జీవి ఆకలిని తీరుస్తుంది.చివరగా, సంప్రదాయం పేరుతో ఆహారాన్ని అతిగా వృధా చేయడం మతం ఉద్దేశ్యం కాదు. మంత్రాక్ష అనేది దీవెనకు చిహ్నం మరియు కేవలం ప్రదర్శన కాదు. చెల్లించండి.పెజావర్ శ్రీ వంటి మహానుభావుల మార్గదర్శకత్వంలో, భక్తి వివక్షణతో కలిసినప్పుడే పరిపూర్ణమవుతుంది.మీరు ఏమనుకుంటున్నారు?

**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు.**



# ఆవులన్న గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

- 80 లక్షలలతో గ్రామానికి తారు రోడ్డు మంజూరు
- ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి
- పయ్యావుల సోదరుల సహాయం సహకారాలతో ఆవులన్న గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**బెలుగుప్ప ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** ఆవులన్న గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం మంటూ, 80 లక్షల రూపాయలతో నాబార్డ్ నిధుల కింద ఆవులన్న గ్రామానికి తారు రోడ్డు నిర్మిస్తున్నా మంటూ,పయ్యావులసోదరులసహాయ సహకారాలతో ఆవులన్న గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దు తానని ఆ గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరి పేర్కొన్నారు. ఆదివారం బెలుగుప్ప ,కళ్యాణ దుర్గం ప్రధాన రహదారి నుండి ఆవులన్న గ్రామానికి వెళ్లే రహదారిని 80 లక్షల నాబార్డ్ నిధుల కింద తారు రోడ్డు నీ ఏర్పాటు చేస్తున్నామని ఆయనతెలిపారు. తమ గ్రామానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న పయ్యావుల సోదరులను తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆవులన్న గ్రామానికి అనేక సంక్షేమ పథకాలను తెచ్చి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన పేర్కొన్నారు. ఆవులన్న గ్రామానికి తారు రోడ్డు కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి మొదలుపెట్టారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆవులన్న గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మా గ్రామానికి సరైన రోడ్డు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారమని వారు తెలిపారు. ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి సర్పంచ్‌గా గెలిచిన తర్వాత గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని వారు తెలిపారు. తమ గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేసిన పయ్యావుల సోదరులకు అదే విధంగా మా గ్రామ సర్పంచ్ రామ్మోహన్ చౌదరికి కృతజ్ఞతలుతెలియజేస్తున్నామని వారు పేర్కొన్నారు.



# డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న టీడీపీ



- వైసీపీ నేతలకు వర్తించే చట్టాలు.. టీడీపీ నాయకులకు వర్తించవా.?
- ప్రజలకు సమాధానం చెప్పలేక అల్లర్లు సృష్టిస్తున్న టీడీపీ
- శ్రీవారి లడ్డూలో కల్తీ లేదని తేలితే.. సంతోషించకుండా నిందలు వేస్తారా.?
- రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలి
- అంబటి రాంబాబుపై దాడిని ఖండిస్తున్నాం
- సనాతన ధర్మాన్ని హిందూ సంప్రదాయాలను మంటగలుపుతున్న చంద్రబాబు, పవన్
- వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్

**అనంతపురం, ఫిబ్రవరి 01, మనంన్యూస్ :** రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, టీడీపీ నాయకులు విడతల వారీగా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ప్రజలకు సమాధానం చెప్పలేక రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి ప్రజలను మభ్యపెడుతున్నారని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టేందుకు అనేక హామీలు ఇచ్చి అధికారం వచ్చాక ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ పై తప్పుడు ప్రచారం చేయడమే కాకుండా.. వైసీపీ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి లడ్డులో కల్తీ జరిగింది అంటూ స్వయంగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ప్రెస్ మీట్ లు పెట్టి మరి లడ్డులో కల్తీ జరిగిందంటూ రాష్ట్ర ప్రజలను కాకుండా కోట్లాదిమంది వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం జరిగిందన్నారు. ఒకరేమో పంది కొవ్వు కలిసిందంటూ.. మరొకరేమో జంతువుల కొవ్వు వాడారంటూ ఇష్టం వచ్చినట్లు ఒక్కోరు ఒక్కో విధంగా హిందూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పుడు తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూలు కల్తీ లేదు అని సీబీఐ బృందం నివేదికలో తేలితే.. దాన్ని సంతోషించకుండా మళ్లీ నిందలు వేస్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నాయకులను రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు వేసి ఇబ్బందులు కలిగిస్తే.. వాటిని మీరే స్వయంగా తీసివేయాలని తెలిపితే మళ్ళీ మా నాయకులపై దాడులు చేశారా అంటూ విరుచుకుపడ్డారు. వైసిపి మాజీమంత్రి అంబటి రాంబాబు తన నియోజవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని మీరే 24 గంటలలో తొలగించండి అంటూ బహిరంగంగా చెప్పి వెళ్లారు.. అంబటి రాంబాబు ఎలాగైనా ఇదే రూట్లో వస్తాడు అతనిపై దాడి చేద్దాం అనే ధోరణి లోనే టిడిపి నాయకులు కార్యకర్తలు రోడ్లపైకి చేరి అంబటి రాంబాబుపై దాడి చేసి, దుసురు ప్రవర్తన చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి తనపై దాడి జరుగుతుంది అన్న సందర్భంలోనే చంద్రబాబు నాయుడుని బూతులు తిట్టడం జరిగిందని, అయినా మళ్లీ కొద్దిసేపటికి స్వయంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి అలా మాట్లాడి వుండాల్సి కాదు అని క్షమాపణలు చెప్పడం జరిగిందన్నారు. నేను చంద్రబాబును కావాలని తిట్టడం జరగలేదని.. టిడిపి నాయకులు నాపై దసురు ప్రవర్తన చేయడం వల్లనే చంద్రబాబు నాయుడుని తిట్టడం జరిగిందని విలేకరులసమావేశంగా తెలియజేశారని తెలిపారు. గతంలో టీడీపీ నాయకులు ఉసురు ప్రవర్తన చేస్తే అప్పుడు ఏమయ్యారు.. జగన్మోహన్ రెడ్డిని ఆయన కుటుంబాన్ని తిట్టిన ఏ ఒక్కరైనా క్షమాపణలు చెప్పారా అని బీసీ రమేష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో వైసీపీ నాయకులకు మాత్రమే చట్టాలు వర్తిస్తాయా.. టీడీపీ నాయకులకు వర్తించవని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లపై అనేక దాడులు జరిగితే ఏ ఒక్కరు స్పందించకుండా..రాష్ట్రంలోరెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది అంటూ లోకేష్ అనడం ఏంటని ప్రశ్నించారు. కాపు సామాజిక వర్గానికి చెందిన నాయకులను టిడిపి నేతలు టార్గెట్ చేశారని, గతంలో వంగవీటి రంగా ను చంపడం జరిగిందని, మొన్న ముద్రగడ పద్మనాభం పై.. ఈరోజు మాజీ మంత్రి అంబటి రాంబాబును ఇలా చేయడం తగదన్నారు. రాష్ట్రంలో కాపు నేతగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కాపు నేతలపై దాడులు జరుగుతున్న మౌనం ఎందుకు పాటిస్తున్నారో అర్థంకాని విషయం అన్నారు. చంద్రబాబు పాలనలో పోలీసు వ్యవస్థను మాయని మచ్చగా ఏర్పడుతుందని.. అది గమనించి పోలీసు వ్యవస్థ రాష్ట్రంలో మంచిగా నడుచుకోవాలని తెలియజేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిలు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని వైసీపీ తరపున కోరుతున్నామన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రంలోని ప్రజలను మోసం చేస్తుందని, ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన కొనసాగించాలని తెలియజేశారు.కులాలమతాలపేరుతో రాజకీయాలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎంపవన్‌కళ్యాణ్, టిడిపి నేతలకు ఆ వెంకటేశ్వర స్వామిమంచిబుద్ధిప్రసాదించాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని వైసిపి రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీసీ రమేష్ గౌడ్ వేడుకున్నారు.

# నిబద్ధతతో పని చేసేవారికే కమిటీలలో ప్రాధాన్యత



**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** వైసిపి పార్టీ పట్ల నిబద్ధతతో పని చేసేవారికే కమిటీలలో ప్రాధాన్యత ఉంటుందని వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని 9వ వార్డు లింగశెట్టిపాలెం వీధిలో చందమూరు నారాయణరెడ్డి, బ్రహ్మయ్య, చాంద్ భాషా, ఖాదర్ వలీ అధ్యక్షతనవైఎస్ఆర్సిపిపార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పార్టీ కోర్ కమిటీతో పాటు వివిధ అనుబంధ విభాగాలలో నియామకం చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశలో భాగంగానే సచివాలయాల కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతోందనన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వైఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. అదే విధంగా ధర్మవరం పట్టణంలో సైతం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధితో పాటు ప్రజల ముంగిటకే సంక్షేమాన్ని తీసుకెళ్లారన్నారు. నేడు కూటమి పాలనలో అందుకు భిన్నంగా ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందకపోగా అభివృద్ధి పూర్తిగా విస్మరించారన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ లో విభాగాలైన యువజన, విద్యార్థ మహిళ. మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టి, ట్రేడ్ యూనియన్ సోషల్ మీడియాకమిటీలను గడువులోగా నియమించుకోవాలన్నారు.పార్టీకోసంనిబద్ధతతో పనిచేసేవాళ్లను గుర్తించి కమిటీల్లోకి తీసుకోవాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తించి అండం సమన్వయం, భాగస్వామ్యంతో ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఖాదరవల్లి, చుక్కలూరు రమేష్, జెన్నే సూరి, తిమ్మన్న, అశోక్, దాము, గోవిందు, చందు వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండ శ్రీ తుమ్మల మారమ్మ కు ప్రత్యేక పూజలు

- దేవాలయం పూజారప్ప తిప్పేస్వామి



**గుడిబండ,ఫిబ్రవరి 01,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ గ్రామంలో వెలసిన గ్రామ దేవత శ్రీ తుమ్మల మారమ్మకు మాఘ మాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం పూజారప్ప తిప్పేస్వామితెలిపారు.ఉదయంఅమ్మవారికి పంచామృతభిషేకం, కుంకుమార్చనలు జరిపి, వివిధ రకాల పూలు, పూల మాలలతో ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు.అమ్మవారు భక్తుల కోరికలను తీర్చిన భక్తులు దేవాలయం ప్రాంగణంలో మొక్కుబడిగా అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక,కర్నాటకలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో ప్రజల పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ పేట వెంకటరమణస్వామి బ్రహ్మ రథోత్సవం



**హిందూపురం ఫిబ్రవరి 01 (మనంన్యూస్) :** హిందూపురం పట్టణంలో కొలువతీరిన శ్రీ పేట వెంకటరమణస్వామి( శ్రీవారి) బ్రహ్మరథోత్సవం ఆదివారం కనుల పండువగా జరిగింది. అర్చకులు ,వేద పండితులు వేదమంత్రాలతో ఉదయం నుండి శ్రీ స్వామి వారికి విశేష పూజలు చేశారు.శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శ్రీ దేవి భూదేవి కొల్హాపురము సమేత శ్రీ పేట వెంకటరమణ స్వామి వారు హనుమంత వాహనంపై పుర వీధుల్లో భక్తులను అనుగ్రహించారు. శనివారం సాయంత్రం శ్రీవారి కళ్యాణోత్సవం కనువిందు చేసింది. శ్రీవారి బ్రహ్మరథోత్సవం ఆదివారం రెండు గంటలకు అశేష భక్త జనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. రథమును దేవస్థానం వద్ద భక్తాదులు తీసుకొని వచ్చారు.ఆ తదుపరి ఐదులాంతర్ల గాంధీ విగ్రహం వరకు తరలించారు.పట్టణంలోని ప్రజలతోపాటు కర్ణాటక ప్రాంత భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నవీన్, ఆలయ అభివృద్ధి అధికారి నరసింహమూర్తి, మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్ ,శ్రీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జేపీకే రాము, బాచి, నాగరాజు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాధలు తీర్చే 'బోడకొండ పకీరప్ప'

## మహిమాన్వితుడిగా ప్రసిద్ధిగాంచిన తిమ్మగురుడు

**అనంతపురం ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా సరిహద్దులో గుత్తికి 20 కిలో మీటర్ల దూరంలో గుత్తి మండల సరిహద్దులో ఉన్న ఉప్పర్లపల్లి గ్రామ సమీపంలోని బోడకొండ పకీరప్ప, తిమ్మగురుడు ఆలయాలు భక్తుల బాధలు, అనారోగ్యాలను దూరం చేసి, కోరికలు తీర్చే మహిమగల పుణ్యక్షేత్రాలుగా ప్రసిద్ధి చెందాయి. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి సమీపంలోని ఉప్పర్లపల్లి గ్రామం వద్ద వెలసిన ఈ పురాతన ఆలయానికి ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి స్వాముల వారిని దర్శించుకోవడానికి ప్రతి సోమవారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తారు. ఈ ఆలయాల వద్ద సోమవారాలు నిద్రించడంతో అనారోగ్యం తొలగి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. సుదీర్ఘకాలం దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడిన వారు కూడా ఇక్కడ కొన్ని సోమవారాలు నిద్ర చేసి స్వాముల వారి అనుగ్రహం పొంది సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారినట్లు అనేకమంది భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు తెలియజేశారు. ప్రతి సోమవారం పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడ నిద్ర చేసి ఉదయం నిద్రలేచిన తర్వాత స్వాముల వారిని దర్శించుకుని వెళ్తారు. ప్రతి శివరాత్రికి ఇక్కడ తిరుణాల అంగరంగ వైభవంగా జరుగుతుంది.

# పోలీసులు ఛేదించిన ఆలయ సామాగ్రిని అప్పగింత

## పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**చెన్నేకొత్తపల్లి ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** మండలంలోని బసంపల్లి గ్రామం లో ఉన్న అమర నారాయణ స్వామి దేవాలయము నందు గత రెండు సంవత్సరములకిందట దొంగతనం జరిగింది. అప్పటిలో దొంగతనంపై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అయితే గత వారంలో అమర నారాయణ స్వామి దేవాలయంలోని రెండు వెండి కిరీటాలను, సెటగోపం ను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ స్వాధీనం చేసుకున్న ఆలయ సామాగ్రిని బసంపల్లిఅమరనారాయణ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులు నిమ్మలకుంట ఆదినారాయణ, గ్రామ పెద్దలుకు ఆదివారం అప్పగించడం జరిగింది. ఈ అపహరించిన వస్తువులను తమ గ్రామ దేవాలయానికి అప్పగించడంపై సిఐ శ్రీధర్, ఎస్ఐ సత్యనారాయణ, మరియు పోలీసు సిబ్బందికి గ్రామస్తులు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చంద్రాయుడు, వెంకటేష్, శివానంద, సిద్దయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వైకాపా పాలనలో కల్తీ నెయ్యితోనే లడ్డు తయారీ



**రాప్తాడు,ఫిబ్రవరి 1,మనంన్యూస్:** తిరుమలవెంకటేశ్వర స్వామి ఆలయం లో భక్తులకు అందిస్తున్న లడ్డూలను వైకాపా ప్రభుత్వంలో కల్తీ నెయ్యితో తయారు చేసి భక్తులకు అందించారని రాప్తాడు మండల తెదేపా కన్వీనర్ కొండప్ప, కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం పండమేటి రాయుడు ఆలయంలో నాయకులు మాట్లాడుతూ తిరుమలలో అక్రమాలు జరిగాయని అధికారులు, కోర్టులు, ప్రభుత్వం చెబుతున్న వైకాపా నాయకులు మాత్రం లడ్డు తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించలేదని మాట్లాడుతున్నారన్నారు. కల్తీ నెయ్యి సరఫరా చేసినందుకు వెంకటేశ్వర స్వామి వైకాపా నాయకులకు తగిన గుణపాఠం చెబుతామన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్,మాజీ కన్వీనర్ నారాయణ స్వామి,చెరువు సంఘం అధ్యక్షుడు వాసు, రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, నాయకులు పాల్గొన్నారు.

## చిన్మయనగర్ ఆలయంలో అన్నదానం



**రాప్తాడు, ఫిబ్రవరి1,మనంన్యూస్:** రాప్తాడు మండలం ప్రసన్నాయ పల్లి పంచాయతీ చిన్మయనగర్ ముత్యాలమ్మ స్వామి ఆలయంలో ఆదివారం మధ్యా హ్నం స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం నిర్వహించారు.మూడు రోజులుగా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు. తెదేపా నాయకుడు పి.శ్రీనివాసులు, ఆదెప్ప, స్థానికులు పాల్గొన్నారు.

## ఓసికేరప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**ఆత్మకూరు ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** మండల పరిధిలోని సనప గ్రామంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా ఓ సికేరప్ప ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామంలోని భక్తులు ఆలయాన్ని సందర్శించి వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం చేశారు పూజా నీళ్లపాల కీర్తి కీర్తిశేషులు పెద్ద నాగన్న కీర్తిశేషులు చిన్న నాగన్న కీర్తిశేషులు నీళ్ల పాల నారమ్మ లక్ష్మమ్మ మనవాళ్లు మనవరాలు అన్నదాన కార్యక్రమం జరిపారు

## నేడు తమ్మడేపల్లి అమరాపురం చింత ఫలాసాయం బహిరంగ వేలంపాట



- గ్రామ కార్యదర్శి యోగానందా

**అమరాపురం, ఫిబ్రవరి 01, మనంన్యూస్:** నేడు సోమవారంఅమరాపురం మండలంలోని తమ్మడేపల్లి, మేజర్ గ్రామ పంచాయతీ అమరాపురం గ్రామాల్లోని చింత ఫలసాయంను బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి యోగానందా తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంపీడీఓ రామారావు, డెప్యూటీ ఎంపీడీఓ ఎంఎల్ ఎన్ ప్రసాద్ ల ఆదేశాలమేరకు, స్థానిక సర్పంచుల అధ్యక్షతన సోమవారం ఉదయం తమ్మడేపల్లి గ్రామ సచివాలయం ఆవరణంలో, అదేవిధంగా మధ్యాహ్నం అమరాపురం సచివాలయం ఆవరణంలో బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. తమ్మడేపల్లి పంచాయతీలోని దేవగానపల్లి చింత తోపుకు రూ 10వేలు డిపాజిట్, గొడనకుంట గ్రామ చింత పలశాయం నకు రూ 5వేలు డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలన్నారు. అదేవిదంగా అమరాపురం రూ 10వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనవలసినదిగా గ్రామ కార్యదర్శి యోగానందా తెలిపారు.

# వీర ఓబులమ్మ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్యే పరిటాల సునీత



**అనంతపురం, ఫిబ్రవరి 01, మనంన్యూస్ :** యాదవుల ఆరాధ్య దైవం శ్రీ వీర ఓబులమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాప్తాడు నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని.. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామ సమీపంలో కొలువైవున్న వీర ఓబులమ్మ అమ్మవారికి ప్రతి ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహిస్తుంటారు. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన పౌర్ణమి వేడుకలకు ఎమ్మెల్యే పరిటాల సునీతను యాదవులు, గ్రామస్థులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆదివారం సాయంత్రం ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ గుడికాపులు ఎమ్మెల్యే సునీతకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇక్కడ ప్రతివారం పూజలతో పాటు ప్రతి పౌర్ణమి రోజు రాత్రి మొత్తం జాగరణ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ దేవస్థానం పరిధిలో జిల్లావ్యాప్తంగా 600 కుటుంబాల వారు కాపులుగా ఉండటం విశేషం. గతంలో సౌకర్యాలకు దూరంగా ఉన్న ఆలయాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్టునిర్వాహకులు చెప్పారు. ఈ సందర్భంగా



- యాదవుల ఆహ్వానం మేరకు పౌర్ణమి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే
- ఎమ్మెల్యే సునీత సహకారంతో ఆలయ అభివృద్ధి
- అమ్మవారి ఆశీస్సులు రాప్తాడు ప్రజలపై ఉండాలని ఆకాంక్ష

ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎలాంటి రహదారి సౌకర్యం లేని సమయంలో దేవస్థానానికి 10లక్షల నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. బుక్కచెర్ల గ్రామం నుంచి సుమారు మూడు కిలోమీటర్లు మట్టి రోడ్డును వేసినట్టు చెప్పారు. ఆలయ అభివృద్ధికిమరింతసహకారం అందిస్తామని తెలిపారు. ఆఅమ్మవారిఆశీస్సులునియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు.

## ఇన్ కమ్ టాక్స్, ఐటీ రిటర్న్స్ ఉచితంగా చేస్తాం

**ధర్మవరం అర్బన్ ఫిబ్రవరి 1 మనం న్యూస్:** ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు మరియు ఉద్యోగులకు ఉచితంగా ఇన్ కమ్ టాక్స్ ఐటీ రిటర్న్స్ ప్రారంభించినట్లు ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి. కే ముత్యాలప్ప తెలిపారు. ఏపీటీఎఫ్ ధర్మవరం జోన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, అన్ని విభాగాల ఉద్యోగులకు ఏపీటీఎఫ్ ధర్మవరం మండలం తరపున ఉచితంగా అందించే సేవలను రాష్ట్ర కౌన్సిలర్ బి. కే ముత్యాలప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో, ఎన్జీవో కార్యాలయంలోని పెన్షనర్స్ భవనం నందు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు ఈ సదుపాయం నిర్వహించబడునని తెలిపారు. 2025 - 2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ ఉచితంగా చేసి ఇవ్వబడునని ఉపాధ్యాయుల పూర్తిగా ఉచితంగా సంఘాలతో నిమిత్తం లేకుండా అందించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు,స్టేట్ కౌన్సిలర్ వాసు కుమార్,జిల్లా ప్రత్యేక ఆహ్వానితులుసి. శంకర్ నారాయణ, హేమంత్ కుమార్,




ధర్మవరంమండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, అధ్యక్షులు శివానంద, గౌరవ అధ్యక్షులు బయన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ. బాలయ్య, పట్టణ అధ్యక్షులు గోపి,అంజి నాయక్, సి కె పల్లి మండలఅధ్యక్షులు రామకృష్ణ, రామగిరి మండలం అధ్యక్షులు కె రామాంజినేయులు జిల్లా టెక్నికల్ కమిటీ సభ్యులు జగదీశ్, అన్నం చంద్ర. పెద్ద ఓబిలేసు,సీనియర్నాయకులు నాగప్ప, సంజీవప్ప, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదానికి వేరుశనగ పొట్టు దగ్ధం రూ.5 లక్షల వరకు నష్టం

**నల్లచెరువు ఫిబ్రవరి 01 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక జనజీవన రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయ ప్రాంగణంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది.సంఘానికి చెందిన వేరుశనగ మిల్లులో నిల్వ ఉంచిన వేరుశనగ పొట్టు అకస్మాత్తుగా అంటుకొని భారీ మంటలు చెలరేగాయి.ఈ ఘటనలో సుమారు రూ.5 లక్షల విలువైన వేరుశనగ పొట్టు పూర్తిగా అగ్నికి ఆహుతైంది.వేరు శెనగ పొట్టకు సమీపంలో ఉన్న విద్యుత్ నియంత్రికలో చెలరేగిన నిప్పురవ్వల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు నిర్వాహకులు తెలిపారు.మిల్లులో పనిచేస్తున్న సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ, మంటల తీవ్రత ఉధృతంగా ఉండటంతో విఫలమయ్యారు.వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న కదిరి అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకునిసకాలంలోమంటలనుఅదుపులోకి తీసుకొచ్చారు.అగ్నిమాపక సిబ్బంది వేగవంతమైన, సమర్థవంతమైన చర్యల వలన మిల్లులోని యంత్రాలు,నిల్వ ఉంచిన వేరుశనగ విత్తనాలు, ఉలవలు తదితర పప్పు దినుసులు అగ్నికి ఆహుతి కాకుండా పరిరక్షించగలిగారు.సకాలంలో స్పందించిన అగ్నిమాపక శాఖ సమయోచిత చర్యల పట్ల జనజీవన రైతు సంఘం నిర్వాహకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.





## మహాత్మాగాంధీ సందేశ యాత్ర పాదయాత్రను జయప్రదం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

- మాజీ మంత్రి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి

**మడకశిర, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** జాతిపిత మహాత్మాగాంధీ సందేశ యాత్ర పాదయాత్రను జయప్రదం చేసిన అందరికి, ప్రతిఒక్కరికి మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి తన రెండు చేతులుజోడించిముకుళిత హస్తాలతో నమస్కరించి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివారం నీలకంఠా పురం తన నివాసంలో అయన మాట్లాడుతూ జనవరి 28,29,30తేదీల్లో మూడు రోజులు తన స్వగ్రామమైన నీలకంఠా పురం నుంచి హిందూపురంనకు చేపట్టిన మహాత్మాగాంధీ సందేశ యాత్ర పాదయాత్రను జయప్రదం చేసిన అందరికి, ప్రతిఒక్కరికి అయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. మహాత్మాగాంధీ సందేశంను మరొక్కసారి ప్రజల్లోకి తీసుకెళ్లి యువత, విద్యార్థులను చైతన్య పర్చాలని తాను చేసిన ఈ చిన్న ప్రయత్నం వేలాది మందితో భారీ ఎత్తున విజయవంతం కావడం హర్షించదగ్గ విషయమన్నారు.గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా నేను 78 మందితో పాదయాత్ర చేయాలన్న సంకల్పంతోటి యాత్రకు వేలాదిమంది స్వచ్ఛందంగా తరలివచ్చి నా వెంట 10 అడుగులు, కిలోమీటర్లు,మూడు రోజులు పూర్తిగా పాదయాత్ర చేస్తూ తన వెంట రావడం జరిగిందన్నారు. వీరిలో విద్యార్థులు 5వేలమంది, అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు 5వేలమంది, 5వేలమంది గాందేయవాదులు, రాజకీయాలకు అతీతంగా ప్రజలు గాంధీ సదేశ్ యాత్రలో పాలు పంచుకోవడం తనను ఎంతగానో ఉత్తేజితం, సంతోష పర్చిశీదన్నారు. గాంధీ వారి మీద ఉన్న ప్రేమ, అభిమానం, ప్రేరణే ఈ పాదయాత్ర విజయవంతం నకు కారణమయ్యిందని అయన స్పష్టం చేసారు.ప్రస్తుత సమకాలిన పరిస్థితుల్లో గాంధీ వారి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న తన తపన యాత్ర జయప్రదంతో నేను ఎంతగానో సంతృప్తి నిచ్చిందన్నారు.తాను పిలవకపోయినా మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు, ఏపీసీసీ మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, తులసి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబాటి రామకృష్ణ యాదవ్, అనంతపురము మాజీ ఎంపి తలారి రంగయ్య తదితరులు ఎందరో స్వచ్ఛందంగా పాదయాత్రలో పాల్గొనడం సంతోషదయకమన్నారు. భారతదేశం ఐక్యమత్యంతో ఉండాలని,గాంధీ ఆనాడు ఏ విదంగా చెప్పారో



ఈనాడు కూడా, రేపుకూడా, ఎప్పటికి కూడా గాంధీ భోదన, సందేశం అయన నడిచినటువంటి దారి అదే శిరోదార్యమని నేను బలంగా నమ్ముతున్నానన్నారు. దీన్ని మనమం దరం, ప్రతి ఒక్కరు జాతిపితమహాత్మా గాంధీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం, అవస్యకత ఎంతైనా ఉందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి స్పష్టంగా వివరిస్తూ మరొక్కసారి అందరికి, ప్రతి ఒక్కరికి రాజకీయాలకు అతీతంగా, మీడియా సోదరులు, మిత్రులు ప్రతి ఒక్కరికి పేరు పేరున పెద్దాయన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసారు.

## కన్నుల పండుగగా శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవి కళ్యాణం

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం



**బెలుగుప్ప ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** శ్రీరంగాపురం గ్రామంలో వెలిసిన శ్రీరంగనాథస్వామి ఉత్సవాలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి . ఆదివారంతెల్లవారుజామున శ్రీరంగనాథస్వామి,శ్రీదేవి, భూదేవి కళ్యాణ మహోత్సవంవేదపండితులచేత కన్నుల పండుగ నిర్వహించారు స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున పాల్గొని కళ్యాణం తిలకించారు.అనంతరంస్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. శ్రీ రంగనాథ స్వామి ,శ్రీదేవి, భూదేవి ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవ విగ్రహాలను రథంలో ఉంచి పురు వీధులగుండాఊరేగించారు.రాత్రికిచెక్కభజనకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు తెలిపారు. పూజా కార్యక్రమాలు గ్రామ సర్పంచ్ సాహితీ రెడ్డి, ,భర్త మారుతి రెడ్డిలఆధ్వర్యంలోపురోహితులుశంకరప్పస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.వచ్చినభక్తులకుకలేకుర్తిసుదర్శన్ భోజన సదుపాయం కల్పించారు.



## హాస్య బ్రహ్మకు పద్మశ్రీ గౌరవం స్వగృహంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన చక్రవర్తి



**హిందూపురం ఫిబ్రవరి 01 (మనంన్యూస్):** తన సహజ హాస్యంతో, విశిష్ట నటనతో ఎంతోమంది ప్రేక్షకుల మనసులను గెలుచుకొని, తనదైన శైలిలో వందలాది చిత్రాలలో నటిస్తూ తెలుగు సినీ పరిశ్రమకు ఎనలేని సేవలందించి, ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన ప్రముఖనటుడుడా.రాజేంద్రప్రసాద్‌కి"పద్మశ్రీ"అవార్డు లభించిన సందర్భంగా, హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ హిందూపూర్ మండల అధ్యక్షులు పి. చక్రవర్తి (చక్రి).ఈ సందర్భంగా డా. రాజేంద్ర ప్రసాద్ సినీ ప్రయాణం, వారి సేవాభావం, కళాప్రతిభను కొనియాడుతూ, ఈ ప్రతిష్టాత్మక అవార్డు మరెన్నో ఘనతలకు నాంది కావాలని ఆకాంక్షించారు.

# దాన గుణ సంపన్నుడు 'టీ.జీ రెడ్డి'

- విరివిగా ఆర్థిక సహాయం చేస్తున్న అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ 'టి గంగిశెట్టి రెడ్డి'
- అనంతపురం నగరం, అనంతపురం రూరల్ పరిధిలో టీజీ రెడ్డికి మంచి పేరు, ప్రఖ్యాతలు
- వందల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆపద్బాంధవుడిగా గుర్తింపు

**అనంతపురం ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్, ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ 'టి గంగిశెట్టి రెడ్డి' విరివిగా ఆర్థిక సహాయం చేస్తూ దాన గుణ సంపన్నుడిగా పలువురి మన్ననలు పొందుతున్నాడు. సబ్ రిజిస్ట్రార్ టి. గంగిశెట్టి రెడ్డి అడిగినవారికి లేదనకుండా, కాదనకుండా ఆర్థిక సహాయం అందించి ఎందరో ప్రశంసలు అందుకుం టున్నాడు. రిజిస్ట్రేషన్ శాఖలో సుదీర్ఘ అనుభవం కలిగిన 'టి.గంగిశెట్టి రెడ్డి' ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కొంతమంది మిత్రులకు ప్రతినెల ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్నాడు. ప్రతినెల ఎంతో మందికి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటున్న రూరల్ సబ్ రిజిస్టర్ 'టి.గంగిశెట్టి రెడ్డి' తాను చేసిన సహాయాన్ని ప్రచారం చేసుకోకుండా అత్యంత సాధారణ వ్యక్తి లాగా ఉండడం విశేషం. అయినప్పటికీ అనంతపురం నగరంలో ప్రతి నెల చాలా మందికి ఆర్థిక సహాయం అందజేస్తున్న సుప్రసిద్ధ దాన గుణ సంపన్నుడిగా రూరల్ సబ్ రిజిస్టర్ టీజీ రెడ్డి గుర్తింపు తెచ్చుకున్నాడు. ఎదుటివారిని ఆర్థికంగా ఆదుకోవడంలో ఆనందం ఉంటుందని, తన వద్దకు వస్తున్న వ్యక్తుల్లో ఎక్కువ మంది ఆర్థిక సహాయం కోసమే వస్తారని టీజీ రెడ్డి పలు సందర్భాల్లో తన ఆప్తుల వద్ద ఈ మధుర క్షణాలను గుర్తుకు చేసుకుంటున్నట్లు తెలిసింది. వందల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి ఆపద్బాంధవుడిగా టీజీ రెడ్డి నిలిచాడు. రూరల్ సబ్ రిజిస్టర్ టి.గంగిశెట్టి రెడ్డి చేస్తున్న ఆర్థిక సహాయంచేస్తున్నకార్యక్రమాలు యువతను విశేషంగాఆకట్టుకుంటున్నాయి. యువతకు ఆర్థిక ఇబ్బంది కలిగితే టీ.జీ రెడ్డి గుర్తుకు వస్తున్నాడు అంటే రూరల్ సబ్ రిజిస్టర్ టి.గంగిశెట్టి రెడ్డి దాతృత్వాన్ని అర్థం చేసుకోవచ్చని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ప్రతినెలఆర్థికసహాయం అందుకుంటున్నచాలామందికి టీ.జీ రెడ్డి దేవుడిగా నిలిచాడు.

## సిఎం చంద్రబాబుపై మాజీ మంత్రి అంబాటి రాంబాబు వ్యాఖ్యలు పట్ల ఖండన

– రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ ధ్వజం



**మడకశిర, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పట్ల వైసిపికి చెందిన మాజీ మంత్రి అంబాటి రాంబాబు చేసిన వ్యాఖ్యాలు పట్ల రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ ఖండిస్తూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మడకశిర పట్టణంలోని తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ ప్రపంచమే ఏపీ రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నా రన్నారన్నారు. ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శమన్నారు. అధికారం కోల్పోయిన వైసిపి రాష్ట్రంలో మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తున్న వైసీపీ నేత, మాజీ మంత్రి అబంటి రాంబాబు రాజకీయాన్ని కలుషితం చేస్తూ మాట్లాడుతున్నారని అయన ఆవేదన వ్యక్తం చేసారు.గతంలో అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారని అయన గుర్తు చేసారు.నేడు అంబటి ఒక ఆంబోతులా ప్రవర్తిస్తూ చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నారని మండి పడ్డారు.అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలన్నారు.రాజకీయాలువదిలిఇంట్లో మసాజ్‌లు చేయించుకోవడంఅంబటికిఉత్తమం అని అయన సలహానిచ్చారు. వైసీపీ నాయకుల ఇలాంటి ప్రవర్తన చూసి రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్ల కు పరిమితం చేసిన ఇంకా వైసీపీ నాయకులకు బుద్ధి, ప్రవర్తనమార్చుకోలేదన్నారు.ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులోపార్టీనామరూపాలులేకుండా పోవడం ఖాయమని చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు.

## కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నమే అంబటి రాంబాబు దురహంకార దూషణలు

– మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి




**రొళ్ల, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన కల్తీ నెయ్యి వ్యవహారాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగంగానే సిఎం చంద్రబాబు పట్ల మాజీ మంత్రి అంబాటి రాంబాబు తీవ్ర పదజాల వ్యాఖ్యలు చేసారని మడకశిర మార్కెట్ యార్డు చైర్మన్ బిఎస్ గురుమూర్తి తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. ఆదివారం అయన విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే నన్నారు. కానీ వైసీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలు రాజకీయ విమర్శలు కావని అవి పూర్తిగా వ్యక్తిగత దురహంకార దూషణలునన్నారు. ముఖ్యంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలోని కల్తీ నెయ్యి వ్యవహారం పై కొట్లాదిమంది శ్రీవారి భక్తుల్లో ఉప్పొంగుతున్న ఆగ్రహం నుంచి తప్పించుకొనేందుకుకావాలనే వైసీపీ నాయకులు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారన్నారు.తిరుమల లడ్డు ప్రసాదం లో కల్తీ నెయ్యి లాంటి తీవ్రమైన, ఆధ్యాత్మిక, విశ్వాస అంశం పై సమాధానం చెప్పలేక, సుప్రీంకోర్టు నియమించిన సిట్ రిపోర్ట్ కల్తీ నెయ్యి వాడారని ధ్రువీకరించడంతో ప్రజల దృష్టిని మళ్ళించేందుకు బూతులు, వ్యక్తిగత దూషణలు, అసభ్య పదజాలాన్ని ఆయుధంగా మార్చడం వైస్సార్సీపీ కుట్రలో భాగమే అంబటి రాంబాబు దురహంకార, దుర్మార్గ, అత్యంత నీచమైన ప్రవర్తనని అయన మండిపడ్డారు. బాబు మాటలతో కాదు పనితో సమాధానం ఇచ్చే నాయకుడన్నారు. రాష్ట్రాన్ని ప్రగతి పథం వైపు నడిపించిన చేతులు బాబువన్నారు. అలాంటి గొప్ప నాయకున్ని బూతులు తిట్టడం ద్వారా కల్తీ నెయ్యి మచ్చను కడగలేరన్నారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చ గొట్టేలా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో ముఖ్యమంత్రిని దూషించడం చట్టరీత్య క్షమించారాని నేరమన్నారు. ఇలాంటి వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తి తెలిపారు.

# నో హెల్మెట్.. నో పెట్రోల్..!

హెల్మెట్ ధరించిన వాహన చోదకులను సత్కరించిన పోలీసు అధికారులు, పెట్రోలు బంకు యజమానులు



**అనంతపురం ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు జిల్లాలో రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో "నో హెల్మెట్ నో పెట్రోల్" నిబంధనను అమలు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించి పెట్రోల్ వేయించుకునే ద్విచక్ర వాహన చోదకులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎం.జి. పెట్రోల్ బంక్ వద్ద హెల్మెట్ ధరించి వచ్చిన ద్విచక్ర వాహనదారులకు సిల్వర్ కాయిన్లు, రోజా పూలు అందజేసి శాలువాలతో సత్కరించారు. త్రీ టౌన్ మరియు ఫోర్త్ టౌన్ సి.ఐ లు రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ మరియు పెట్రోల్ బంకు యజమాని, డాక్టర్ సోమనాథ్, సిబ్బంది హెల్మెట్ ధరించిన వారిని సన్మానించారు. కార్యక్రమం ద్వారా హెల్మెట్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించడంతో పాటుప్రజల్లో సానుకూల స్పందన నెలకొంది. పోలీసు అధికారులు మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.



# పేదరికమే పెట్టుబడిగా.. దోచుకుంటున్న గద్దలు

చిన్న మొత్తాలతో మొదలుపెట్టి.. ఇంటి పట్టాల జర చూపి..

బడుగు బలహీన వర్గాలే లక్ష్యంగా.. నయా దోపిడీకి తెరలేపిన ప్రజా సంఘాలు

అవినీతి కేంద్రాలుగా మారుతున్న వైనం

మీకింత.. మాకింత ధోరణితో.. పట్టుపడినా.. పట్టించుకోని నిఘా వర్గాలు

చోద్యం చూస్తున్న యంత్రాంగం

యథేచ్ఛగా అక్రమార్కుల ఆటలు

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 1 మనంన్యూస్ :**

**"కొడతామంటే భయం.. పెడతామంటే ఆశ.."** అనే పేదల బలహీనతలే.. బడుగుల గొడుగులని చెప్పుకొనే ప్రజా సంఘాల నేతల పాలిట వరంగా మారాయి.. నిలువ నీడలేని నిర్భాగ్యులే లక్ష్యంగా చేసుకొని.. నిరాశ్రయులకు ఇంటి పట్టాలనిపిస్తామంటూ.. నమ్మ పలుకుతూ తమ బొక్కసాలను నింపుకుంటూ.. నయా తరహాలో దోపిడీకి తెరతీసాయి. సభ్యత్వం, తదితర పేర్లతో మొదటగా వందల్లో వసూలు చేయడం మొదలు పెడుతున్నారు. క్రమక్రమంగా ఆ మొత్తాలను పెంచుకుంటూ పేదల కడుపు కొట్టడం లాంటి వినూత్న పద్ధతిలో దోపిడీకి పాల్పడుతూ ప్రజా సంఘాల నేతలు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టాల సంగతి దేవుడెరుగు.. బడుగుల జేబులు మాత్రం గుల్లవుతున్నాయి. జాతీయ నాయకుల పేర్లతో ఏర్పాటైన ప్రజా సంఘాల నేతలు కొందరు ఈ విధమైన అవినీతి చర్యలకు పాల్పడడం గమనార్హం. ఎలాగైనా తాము ఓ ఇంటి వారమవుతామన్న గంపెడంత ఆశతో.. నిరుపేదలు అధిక వడ్డీలకు అప్పులు చేసి మరీ వీరి చేతిలో పెట్టడం అత్యంత దారుణం. అవేమీ పట్టని పెద్దల అవతారం ఎత్తిన ప్రజా సంఘాల గద్దలు.. లక్షలకు లక్షలు సొమ్ము చేసుకోవడం.. ఆ తర్వాత వివిధ కారణాలతో మరోచోట 'పాగా వేద్దాం లేండి..' అంటూ బిచానా ఎత్తేయడం నగర శివారు ప్రాంతాలలో సర్వ సాధారణంగా మారింది. కొంచెం మాటకారితనం.. మరి కొంచెం మాయ చేసే గుణం.. ఇంకొంచెం దబాయించే నైజం.. ఈ లక్షణాలే గద్దలను లక్ష్యాధికా రులను చేస్తున్నాయి. మాయల ఫకీర్‌ను సైతం తలదన్నే విధంగా మాయ మాటలు వల్లిస్తూ.. డబ్బులు చెల్లించడమే తరువాయి మీ పట్టాలు మీ చేతిలోకి వస్తాయంటూ నమ్మ పలికే నైజం వీరి సొంతం.

పట్టా భూములను చూపిస్తూ ఈ భూములన్నీ ప్రభుత్వ భూములే మీరు డబ్బులు తెస్తే.. అతి తొందరగా మీ సొంతమవుతాయని చెప్పేవారు కొందరైతే.. అర్హత లేని వంక పరంపోకు స్థలాలను చూపిస్తూ నిర్భాగ్యులను మభ్యపెట్టి బుట్టలో వేసుకునే మరికొందరు.. అసలు ప్రభుత్వ భూమి కానీ.. పట్టా భూమి కానీ లేకున్నా, లబ్ధిదా రులను ముగ్గులోకి దింపి ఘోరంగా మోసం చేసి లక్షలు జేబులు నింపుకుంటూ సంఘంలో పెద్దలుగా చలామణి అవుతున్నారు ఇంకొందరు.. ఇలా ఎవరి టాలెంట్ వారిది. చివరికి వీరి చేతిలో మోసపోయి మొరపెట్టుకునేది నిర్భాగ్యులే. తాము మోసపోయామని ఎవరికి చెప్పుకున్నా పట్టించుకునే నాథుడే లేడు. యంత్రాంగాన్ని సైతం తమ మాటల గారడి.. మనీ మంత్రంతో **'మీకింత.. మాకింత..'** అనే సూత్రాన్ని పాటిస్తున్నారు. దీంతో కళ్లుండి చూడలేని కబోదుల్లా రెవెన్యూ అధికారులు.. ఇటు పోలీసు అధికారులు మిన్న కుండిపోతున్నారు.

### ప్రైవేట్, ప్రభుత్వ భూములపై 'ఎర్ర'కన్ను :

అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాచానపల్లి పొలం సర్వేనెంబర్ 164-4, 5, 6లలో ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల భూములున్నాయి. ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. వేసేయ్ పాగా.. అన్నట్లుగా వామపక్షాల ఆధ్వర్యంలో గుడిసెలు వెలిశాయి. అయితే ఈ భూములలో ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించిన భూమిపై కోర్టును ఆశ్రయించారు. వామపక్ష నాయకులు మాత్రం ప్రభుత్వ స్థలమని, పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని చెబుతున్నారు. దీనిపై తహసిల్దార్ మోహన్ కుమార్ స్పందించారు.

### ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చూస్తూ ఊరుకోం : తహసిల్దార్

రూరల్ మండలంలో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చూస్తూ ఊరుకోమని రూరల్ మండల తహసిల్దార్ మోహన్‌కుమార్ **'మనం ప్రతినిధి'**కి తెలిపారు. రూరల్ మడలంలో కొంత మంది స్వంతలాభం కోసం పేద ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని, మధ్య వ్యక్తులు చేప్పే మాటలు నమ్మి మోసపోవద్దండి.. అని పేదలకు సూచించారు. ఉప్పరపల్లి గ్రామ పరిధిలోని సర్వేనెం. 194, 215లో ఏర్పాటు చేసిన కొట్టాలు, కురుగుంట పరిధిలో తడకలేరు వంక సర్వేనం. 151లో జైభీమ్ పార్టీ నాయకులు వేసిన కొట్టాలను, రాచానపల్లిలో సర్వేనం. 164-4, 5, 6లలో వామపక్ష నాయకులు ఏర్పాటు చేసిన కొట్టాలను నాలుగైదు రోజుల్లో తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తహసిల్దార్ మోహన్‌కుమార్ తెలిపారు.



రాచానపల్లిలో సర్వేనం. 164-4, 5, 6లలో వామపక్ష నాయకులు ఆధ్వర్యంలో వెలిసిన కొట్టాలు

## బీసీవై పార్టీ స్టేట్ కమిటీలో జిట్టా రామ్మోహన్‌కు కీలక బాధ్యత



**అనంతపురం, ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) నూతనంగా ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో అనంతపురం జిల్లాకు చెందిన బలమైన యువజన నాయకుడు జిట్టా రామ్మోహన్ యాదవ్‌కు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ పట్ల ఆయనకున్న విధేయత, క్షేత్రస్థాయిలో ప్రజలతో, ముఖ్యంగా యాదవ సామాజిక వర్గంతో ఆయనకున్న సత్సంబంధాలను గుర్తించిన పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్.. జిట్టాను ఈ పదవికి ఎంపిక చేశారు. ఈ నియామకంపై రామ్మోహన్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీసీవై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో తనకు స్థానం కల్పించిన తమ అధినేత రామచంద్రయాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని, అనంతపురం జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేయడానికి, బడుగు బలహీన వర్గాల గొంతుకగా నిలవ డానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని జిట్టా రామ్మోహన్ యాదవ్ స్పష్టం చేశారు.

## కమలంలో యువ ప్రతిభకు గుర్తింపు

### యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అజేష్ యాదవ్

**అనంతపురం, ఫిబ్రవరి 1 మనం న్యూస్:** భారతీయ జనతా పార్టీ కమలంలో ఉత్సాహవంతులు పార్టీ కోసం పనిచేసే యువకులకు పెద్దపీట వేస్తుంది. అనంతపురం కు చెందిన యువ నాయకులు అజేష్ యాదవ్ కు యువ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. తనకు రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన స్థానాన్ని కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నానన్నారు. తనకు పార్టీ ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం కాకుండా గ్రామస్థాయి నుండి పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన బిజెపి పెద్దలు రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి లతో పాటు పలువురు బీజేపీ పెద్దలందరికీ పేరుపేరునా రుణపడి ఉంటానని తెలిపారు.



## బీసీవై రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా సురేష్ నియామకం



**అనంతపురం, ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా సురేష్‌ను నియమించారు. విద్యార్థి సమస్యలపై ఆయనకున్న అవగాహన, యువతను సమీకరించడంలో ఆయనకున్న నైపుణ్యాన్ని గుర్తించిన బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఈ కీలక బాధ్యతను అప్పగించారు. ఈ నియామకం పట్ల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ అధినేత రామచంద్రయాదవ్‌కు ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అధినేత తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడటానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. విద్యార్థులను చైతన్యవంతులను చేసి, వారి హక్కుల సాధన కోసం పనిచేస్తూ, పార్టీని విద్యార్థులకు మరింత చేరువ చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఈనెల 2న జిల్లాలోని కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" ఏర్పాటు

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్..



**పుట్టపర్తి ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** ఈనెల 2న సోమవారం జిల్లా సందరి కలెక్టరేట్‌లో "రెవెన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని పటిష్టంగా నిర్వహించి, భూమి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ శనివారం నిర్వహించిన టెలి కాన్ఫెరెన్స్ ద్వారా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పుట్టపర్తి, పెనుకొండ, ధర్మవరం, కదిరి మరియు మడకశిర డివిజన్లకు చెందిన అధికారులు కలెక్టరేట్‌లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తారు. ప్రజల నుంచి వచ్చే రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను స్వీకరించి, అక్కడికక్కడే పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టబడుతుంది."ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎస్టేన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూములు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే వివిధ భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ పేర్కొన్నారు

# టిడిపి కన్వీనర్ పొలంలో పైపులు ధ్వంసం

▪ ఈ ఘటనలో సుమారు 30 వేలు దాకా ఆర్థిక నష్టం ▪ పోలీస్ స్టేషన్ యస్.ఐ. అధికారికి టిడిపి కన్వీనర్ టి ఈరన్న ఫిర్యాదు



**కుందుర్పి, ఫిబ్రవరి 1 మనంన్యూస్;** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలపల్లి గ్రామానికి చెందిన వాసి,అపిలేపల్లి టిడిపి పంచాయతీ కన్వీనర్,టి, ఈరన్న పొలంలో ఈనెల 30న రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు 20పైపులను ధ్వంసం చేశారని,9మిటరులు కల కేబుల్ వైరేని కట్ చేసి బోరుబావిలోకి వదిలారని, స్టాటరు బాక్స్ ను ధ్వంసం చేశారని ఆ రైతు విలేకరులతో ఆదివారం తెలిపారు.శనివారం తన పొలంలో పైపులు స్టార్టర్ కేబుల్ వైర్ కట్ చేసి బోరు బావిలోకి వదిలినట్లు, గుర్తుతెలియని వ్యక్తులు నిందితులు ధ్వంసం చేశారని స్థానిక పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై జి మహేష్ కు రైతు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనను జనవరి 31 శనివారం ఉదయం 6గంటల సమయంలో వ్యవసాయ పొలంలో బోరును ఈరన్న రన్ చేయడానికి పోగా, అప్పటికే పైపులను, స్టార్టర్ ను కేబుల్ వైర్ తప్పించి ధ్వంసం చేయడం, కేబుల్ వైర్ కట్ చేసి బోరులోకే దించి వేయడం ఘటనలు చూసి రైతు టిడిపి కన్వీనర్ అవాక్కయ్యారు.ఈ కష్ట కాలంలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం ని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈఘటనతో సుమారు రూ.25, నుండి 30 వేల దాకా ఆర్థిక నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనలో తన పొలంలో కేబుల్ వైర్ కట్ చేసి బోర్ బావి లగే వదలడం, పైపులును, స్టార్టర్ ను పగలగొట్టేలా ధ్వంసం చేసిన నిందితులను పోలీసు అధికారి దర్యాప్తులో గుర్తించి వీరిపైన కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. మొన్న కదరంపల్లి గ్రామ రైతు అంజన రెడ్డి పొలంలో రెండు గడ్డివాములకు నిప్పు పెట్టడం, ఘటన మరువక మునుపే నిన్న మండల పల్లెలో తెనగల్లు, ఈరన్న పొలంలో పైపులను పగులగొట్టడం, నేడు మల్లన్నూరు గ్రామానికి చెందిన, బోయ, రాజకుమార్ టిడిపి నాయకుడు పొలంలో 500 మామిడి, నేరడు, కొబ్బరి చెట్లను నింపు పెట్టడం ఘటనలు జరగడం బాధాకరం.రైతులపొలాలలోగుర్తుతెలియని వ్యక్తులుపైపులు ధ్వంసం చేయడం, స్టార్టర్లు, వ్యవసాయ పరికరాలు , చోరీలు చేయడం చోటు చేసుకుంటున్నా యని, విటిపైన నియంత్రణకు పోలీసులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు రైతులుకోరుతున్నారు . ఇలాంటి ఘటనలు నిందు తులుచే పత్తాపడక పోవడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు. ఈ సంఘటన పైన స్థానిక పోలీస్ అధికారి జి, మహేష్ పోలీసులు, సందర్శించి నిశితంగా పరిశీలించారు.



# భక్తులతో కిటికీటలాడిన కాటమయ్య కొండ

కాటమయ్యకొండపై మాఘ పౌర్ణమి వేడుకలు



**బత్తలపల్లి, జనవరి 1 మనంన్యూస్ :** మాఘమాసం పౌర్ణమి పురస్కరించుకొని భక్తులతో కాటమయ్య కొండ కిటకిట లాడి ంది. మండలం పరిధిలోని సంజీవపురం సమీపంలో ఉన్న శ్రీ కాటిమయ్యస్వామి కొండ ఆదివారం తెల్లవారుజాము నుంచి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని నలుమూలల నుంచి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి ముందుగా పురోహితులు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరంభక్తులు ఆలయ ఆవరణలో సాంప్రదాయపద్ధంగా కొత్త కుండలో పాలు పోసి పొంగులు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో మొక్కులుతీర్చుకున్నారు.వేకు జామున నుంచి భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.



# ఘనంగా గ్రామ దేవత కుందుర్పమ్మ గిరి ప్రదక్షిణ...

▪ అద్యాంతం ఆద్యాత్మిక చింతన ప్రజా చైతన్యం పెంపు కోసం ▪ నేడు పౌర్ణమి రోజున సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు



**కుందుర్పి , ఫిబ్రవరి 1,మనంన్యూస్ :** అద్యాంతం ఆధ్యాత్మిక ప్రజా చైతన్య కోసం కుందుర్పి గ్రామ దేవత పుత్తాకారంలో గిరి ప్రదక్షిణ చేసే కార్యక్రమంనుఅత్యంతఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమంను ప్రజలు, భక్తాదులు, విరివిగా పాల్గొని భక్తి భావాన్ని చాటుకొనేలా విజయవంతం చేసారు. ఆదివారం , గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పాల్గొని ఆలయంలో విశేషంగా పూజలు నిర్వహించారు.. అనంతరం కుందుర్పి గ్రామ దేవత స్వయంభూగా వెలసిన ఆరాధ్య దైవంగా వెలిజిల్లుతున్న కుందుర్పమ్మ గిరి చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు ఓంనామ శివాయ నమహ; జై జై శ్రీ రామ్ అంటు నినాదాలు చేస్తూ, భక్తిశ్రద్దలతో నియమనిష్టతో భక్తిగీ తాలు ఆలపిస్తూ,భజనలు చేసినారు. గ్రామ దేవత కుందుర్పమ్మ అనుగ్రహం కోసం ఉదయం 10గంటలుకు తప్పేట్లు మెదుటో ప్రారంభం అయి తిరిగి సాయంత్రం 4 గంటల వరకు ఈకార్యక్రమం కొనసాగింది. ప్రజల అందరూ భగవంతుడిని నామ స్మరణ చేస్తూ, ఈ కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేసారు. భోగ భాగ్యాలను, సుఖసంపదలను ఇచ్చేఅరుణాచలేశ్వరుదుశివ, గ్రామ దేవత అయిన కుందుర్పమ్మ భక్తిశ్రద్దలతో నియమనిష్టితోదర్శించుకొని అనుగ్రహం పొందారు. గ్రామ దేవత ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టి, కనకదుర్గ , పాతప్ప , కోట లక్ష్మీనరసింహ స్వామి, పేట చెన్నకేశవ స్వామి, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, బొమ్మల నాయదేశ్వర స్వామి ఆలయాలును దర్శించుకొన్నారు. అక్కడనుండి కుందుర్పమ్మకొండ వెనకబాగానగిరిప్రదక్షిణచేస్తూ, తెప్పలమ్మను దర్శించుకొని నేరుగా లక్ష్మీనరసింహ ,వీరభద్ర స్వామి ఆలయాలను సందర్శించు కొంటారు ప్రజలు.అనంతరం గిరిక్రిందవెలసినకుందుర్పమ్మ ఆలయం చెంతకు చేరడంతో గిరి ప్రదక్షణ కార్యక్రమం పూర్తి చేసారు. గ్రామస్తులు పాల్గొన్నారు.



# అడుగులు వేద్దాం.. టీబీని తరిమికొడదాం

▪ ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో రెండో నెల టీబీ బాధితులకు పోషక ఆహార పంపిణీ ▪ రోగిని ప్రేమిద్దాం - రోగాన్ని దూరం చేద్దాం ▪ టీబీ బాధితులకు ఇన్ఫినిటీ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ▪ నెలలోపే 7మందికి నయమైన టీబీ వ్యాధి.... ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌కు కృతజ్ఞతలు తెలిపిన వ్యాధిగ్రస్తులు

**కళ్యాణదుర్గం ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** సామాజిక బాధ్యతతో కూడిన సేవకు నిలువుటద్దంగా నిలుస్తున్నారు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ "రోగిని ప్రేమిద్దాం.. రోగాన్ని దూరం చేద్దాం" అనే గొప్ప నినాదంతో క్షయ (టీబీ) వ్యాధిగ్రస్తుల కోసం ట్రస్ట్ చేపట్టిన ప్రత్యేక పోషక ఆహార పంపిణీ కార్యక్రమం రెండో నెలకు చేరుకుంది. ఏడుగురికి నయంఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో లో నెల రోజుల క్రితం టీబీ రోగులకు మంచి నాణ్యమైన పౌష్టిక ఆహారం కిట్లు అందించడంతో 97మంది లో 7గురికి నయం అయినట్లు వారు తెలిపారు.ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పోషక వితరణ క్షయ వ్యాధి నిర్మూలనలో కేవలం మందులు మాత్రమే కాకుండా, బలమైన ఆహారం కూడా కీలకమని




గుర్తించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత నెల97 మంది బాధితులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ నెల90 మంది బాధితులకు రెండవ విడత పోషక ఆహారాన్ని పంపిణీ చేశారు. శుభపరిణామం : నిరంతర చికిత్స మరియు సరైన ఆహారం అందడం వల్ల కేవలం ఒక్క నెలలోనే ఏడుగురు (7) టీబీ వ్యాధి నుండి పూర్తిగా కోలుకోవడం విశేషం ఆరు నెలల పాటు భరోసాటీబీ బాధితులు పూర్తిగా కోలుకునే వరకు, అంటే మొత్తం ఆరు నెలల పాటు ఈ పోషక ఆహార పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తామని ట్రస్ట్ సభ్యులు ధీమా వ్యక్తం చేశారు. వ్యాధిగ్రస్తులలో మనోధైర్యాన్ని నింపడమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం.పౌష్టికాహారం తీసుకుంటే టీబీ ని తరిమికొట్టవచ్చు... వైద్యులు,వైద్యులు మాట్లాడుతూ, సరైన సమయంలో చికిత్స తీసుకుంటూ పౌష్టికాహారం తీసుకుంటే టీబీని సులభంగా జయించవచ్చని సూచించారు. లివిరితో పాటు 12మంది హెచ్ఐవి వ్యాధి గ్రస్థులకు కూడా అందించారు.ఈ సేవా కార్యక్రమంలోలి వైద్యులు డాక్టర్ హర్ష, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ శివకుమార్ మరియు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాపై మీకున్న ప్రేమ అభి మానాలు మరువలేనివి

కందికుంట యశోదా దేవి




**కదిరి రూరల్ ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** నా పుట్టినరోజు సందర్భంగా కదిరి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు ప్రజలు అందరూ నాకు ప్రత్యక్షంగా పరోక్షంగా సోషల్ మీడియా ద్వారా పుట్టినరోజు శుభాకాంక్షలుతెలియజేసిన ప్రతి ఒక్కరికీ తమ ప్రేమాభిమానాలు నాపై చూపి నాపై మీకున్న ఆప్యాయత అనురాగాలు ఎన్నటికీ మరిచిపోలేనివని భవి ష్యత్తులో కూడా మీ ప్రేమాభిమానం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట నారాయణమ్మ ట్రస్ట్ చైర్మన్ కందికుంట యశోదా దేవి తెలిపారు. శుభాకాంక్షలు తెలియ జేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసినట్లు ఆమె తెలిపారు

# ఆంధ్రప్రదేశ్ సర్వేర్ల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ ఎంపిక



**పుట్టపర్తి పిబ్రవరి 01 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం శ్రీ సత్య సాయి జిల్లా జిల్లా ఎన్నికలను పుట్టపర్తి లోని సాయిఆరామం లో ఆదివారం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారిగా ఎం కే సురేష్, దినేష్ రెడ్డి వ్యవహరించగా వారి ఆధ్వర్యంలో ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లా సర్వేర్ల సంఘం అధ్యక్షునిగా ఎన్ వినోద్ కుమార్ రెడ్డి, (సోమందేపల్లి మండల సర్వేర్) ఎంపికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా రెడ్డి శేఖర్, సెక్రటరీగా ప్రదీప్, జాయింట్ సెక్రెటరీగా సురేష్, ట్రెజరర్ గా అయుబ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా బాబ్జాన్, షరీన్, నందిని, అపర్ణ రెడ్డి, హరీష్ కుమార్, నారాయణ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని జిల్లాలోని సర్వేర్లు అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నా ఎంపికకు కృషిచేసిన, ఏపీ సర్వేర్ల సంఘం రాష్ట్ర నాయకులకు, జిల్లా సర్వేర్లకు, కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని సర్వేర్ల సమస్యలను రాష్ట్ర నాయకుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ బాధ్యతను తనకు అప్పగించినందుకు అందరికీ అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడుపరిష్కరించేవిధంగా చర్యలుతీసుకుంటానని తెలిపారు. ఈ సం దర్భంగా పలువురు సర్వేర్లు, జిల్లా అధ్యక్షున్ని కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

జనసేన ఇంచార్జ్ భైరవ ప్రసాద్




**కదిరి రూరల్ ఫిబ్రవరి 1 మనంన్యూస్** : కదిరి నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ తెలిపారు ఆదివారం జనసేనపార్టీ కార్యాలయంలో ముస్లిం మైనారిటీల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు పింఛన్లు, ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, స్థానికంగా నీటి సమస్యల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ మాట్లాడుతూ మీకూ పార్టీ అండగా ఉంటుంది మీ సమస్యలను నేనూ మా పార్టీ నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముస్లిం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తారనీ, అలాగే గతంలో 2019 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో 3 ఎంపీ సీట్లు ఇచ్చిన ఘనత ఒక్క జనసేనపార్టీ కే చెందుతుందని, మా పార్టీ మూల సిద్ధంతాల్లోనే మతాలను గౌరవించే విధానం ఉందని ఈ మంచి ప్రభుత్వానికి మీ అండదండలు అందించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చలపతి, నల్లచెరువు మండల కన్వీనర్ సాకే రవికుమార్ చిన్నపరెడ్డి ఇర్ఫాన్ ,ఫయాజ్ ,రాజేంద్రప్రసాద్ ,గంగరాజు, గులాం అహమ్మద్ షకీన షబానా దిల్షాద్ మున్ని షాహిన షమీం రెహనా బేగంబి మెహతా పరహణ ఆయేషా సాహిక్ నజీమా నసీమా తదితరులు పాల్గొన్నారు.

# రాప్తాడులో శివ భక్తులు పూజలు

**రాప్తాడు,ఫిబ్రవరి1, మనంన్యూస్:** రాప్తాడు గ్రామంలో శివ మాల ధరించిన భక్తులు ఆదివారం సాయంత్రం నీలకంటేశ్వర స్వామి శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శివ పార్వతుల చిత్ర పటాలను అలంకరించి రాప్తాడు వీధులలో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు.



# మా నాయకుడి గురించి మాట్లాడే స్థాయి నీది కాదు....ఖబర్దార్ అంబటి రాంబాబు

**డి. హీరెహాల్ ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** 40 ఏళ్ల రాజకీయ అనుభవం కల వ్యక్తి, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో నిలిచిన మహనీయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడే స్థాయి నీది కాదు. ఇంకోసారి మా నాయకుడి గురించి మాట్లాడితే ఖబడ్దార్ అంటూ మండలంలోని సోమలాపురం గ్రామానికి చెందిన ఎంపిటిసి మొండి మల్లికార్జున బ్రదర్స్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకుడు గురించి మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి అయిన అంబటి రాంబాబు కడుపుకి అన్నం తింటున్నవా ? గడ్డి తింటున్నావా? మీ సంస్కారం ఎక్కడ పాతరేశారు? నీవు మనిషివా లేక పశు



వువా?రాజకీయాల్లో విమర్శలు ఉండాలి కానీ, వయసుకి.. పదవికి గౌరవం ఇవ్వలేని స్థాయికి దిగజారిపోవడమేనానువ్వునేర్చుకున్న రాజకీయం? 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం గల వ్యక్తి మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,అలాంటి పెద్దాయన తల్లిని ఉద్దేశించి మీరు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి.రాజకీయంగా విమర్శించే దమ్ము లేక, కన్నతల్లిని లాగడం మీ అనాగరికతకు పరాకాష్ట.ముఖ్యమంత్రిని పట్టుకుని " ల "కారంతో నోటికొచ్చినట్టుదూషించడమే మీ పార్టీ సంస్కృతిగా మారిపోయిందా?,మీ వయసు ఎంత? మీరు మాట్లాడేభాషఏంటి?అసలుమీరు ప్రజా ప్రతినిధిగా పనిచేశారంటే జనం ఆశ్చర్యపోతు న్నారు. రాజకీయం అంటే కేవలం బూతులు మాట్లాడటం, ఎదుటివారికుటుంబాలను రోడ్డుపైకి లాగడమేనా? మాజీ మంత్రి హోదాలో ఉండి ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. ప్రజలు అంతా గమనిస్తున్నారు, త్వరలోనే రాష్ట్రం నుండి తరిమి తరిమి వెళ్ళగొడతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు

# ఘనంగా ఎంపీటీసీ మొండి జన్మదిన వేడుకలు

**డి. హీరేహాళ్ ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** మండలం లోని ఘనంగా సోమలాపురం గ్రామం నందు ఆ గ్రామ అధ్యక్షుడు బసవరాజ్ ఆధ్వర్యం లో ఎంపిటిసి మొండి మల్లికార్జున జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీటీసీ మొండి మల్లికార్జున హాజరై టీడీపీ నాయకులు, పలువురు కార్యకర్తల రమణ నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుకున్నారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ మండలం లో మొండి మల్లికార్జున అంటే ఓ బ్రాండ్‌గా ముద్ర వేసుకున్నరన్నారు. గతంలో వైసీపీ అధికారం లో ఉన్నప్పుడు ఎంపీటీసీగా గెలిచిననాటి నుండి వైసీపీ నాయకులతో ఢీ అంటే ఢీ అంటూ ఎదురొడ్డి నిలబడి మండలంలో టీడీపీ పార్టీ నాయకుడు అంటే ఇలానే ఉండాలి అంటూ ప్రజల్లో పెద్ద ఎత్తున పేరు పొందారు.ఒకవైపు పార్టీ నిబంధనలను పాటిస్తూ మరో వైపు తనను ఎంపీటీసీగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ప్రజల కొరకు ఎల్లవేళలా పరితపిస్తూ ప్రజల్లో, అభిమానుల్లో ఎనలేని ముద్ర వేసుకున్న వ్యక్తి మొండి మల్లికార్జున అని కొనియాడారు. ఇలాంటి మంచి వ్యక్తి జన్మదినాన్ని మేము ఆయనతో కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# బంగారు క్రిష్ణమూర్తి ఆధ్వర్యంలో సమావేశమైన ఆర్ విఎస్ ఎస్ నాయకులు

**కదిరి ఫిబ్రవరి 01,(మనంన్యూస్):** కదిరి పట్టణం నందు రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తి వాల్మీకి స్వగృహం నందు బంగారు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం నాయకులు సమావేశమయ్యారు ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు బంగారు కృష్ణమూర్తిగారు బుక్కపట్నంమండలానికి సంబంధించి అలాగే అనంతపూర్ జిల్లా సంబంధించి పలువురికి నూతనంగా సంఘంలోకి బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలియజేసారు అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో వాల్మీకి బోయలకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకోవాలని చెప్పి సందర్భంగా డిమాండ్ చేశారు ఇప్పుడు కర్ణాటక పక్క రాష్ట్రంలో ఎస్టీలుగా ఉన్నారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కొన్ని జిల్లాలు మాత్రమే బీసీలుగా పరిగణించుతున్నారని ఇది రాజ్యాంగ ఉల్లంగన కార్యక్రమం అని ఒకే జాతి వారికి రెండు రిజర్వేషన్ అనేది ఎక్కడా భారతదేశంలో లేదని పురాతన కాలం నుంచి వాల్మీకి బోయలు ఎంతో చరిత్ర కలిగినటువంటి వారిని స్వతంత్ర సమయంలో కూడా వాల్మీకి బోయల పాత్ర ఎంతో ఉందని అలాంటి వారికి ఈ స్వతంత్ర భారతంలో అణగతొక్కడం అనేది రాజకీయ నాయకులు ఆలోచన చేసి కేంద్రం ఆర్ జిఐ వారు అడిగినటువంటి ప్రశ్నలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎలక్షన్ సమయంలో హామీలను మేరకు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో వాటికి



సమాధానం పంపాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు బంగారు క్రిష్ణమూర్తిగారు తెలియజేశారు నూతనంగా ఎన్నికైన వారు సంఘం బలోపేతానికి గ్రామ గ్రామస్థాయినుంచివాల్మీకుల ఎస్టీ పునరుద్ధరణ ఆవశ్యకత గురించి తెలుపుతూ ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని అర్ వియస్ సంఘం నాయ కులకు క్రిష్ణమూర్తి మార్గదర్శం చేశారు.ఈ కార్యక్రమం బంగారు క్రిష్ణమూర్తి, ధోనికొండ ఆనంద్, ముద్దల చిన్న నరసింహులు, మల్లెం అశోక్ వాల్మీకి మేకలశివప్రసాద్, జల్లేని అంజనేదేవి, ఆత్మకూరు ప్రమీల, మిట్టపల్లి నాగవేణి, పద్మావతి, కదిరి శాంతమ్మ, బుక్కపట్నంహరీష్తదితరవాల్మీకి సోదరులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజల జీవన శైలి మార్చే బడ్జెట్

బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మైనుద్దీన్

**కదిరి రూరల్ ఫిబ్రవరి 1 మనంన్యూస్** : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా రామన్ ప్రవేశపెట్టిన 2026 2027 కేంద్ర బడ్జెట్ ప్రజల జీవనశైలి మార్చే బడ్జెట్ అని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మాజీ కౌన్సిలర్ మైనుద్దీన్ ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయంలో తెలిపారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ తీసుకొచ్చిన బడ్జెట్లో ఇది ఎంతో గొప్ప బడ్జెట్ అని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 202627ను ప్రకటించిన సందర్భంగా ఏపీ రాష్ట్ర స్థితి గతులు మార్చే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించారు. ముఖ్యంగా ఏపీ ప్రజల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు 3320.39 కోట్లు కేటాయింపు విదేశీ ప్రయాణికులకు టాక్స్ తగ్గించడం వల్ల ఎంతోమంది ముస్లింలు హజ్ యాత్రకు ఉమ్రా యాత్రకు వెళ్ళేవారికి ఈ బడ్జెట్ ఎంతో శుభపరిణామం అన్నారు. ప్రజల దశ దిశా మార్చగలిగే బడ్జెట్ అన్నారు. రాష్ట్రంలో ఖనిజాలు వెలికి తీయడానికి నిధులు కేటాయించడం రహదారుల నిర్మాణం కోసం నిధులు కేటాయించడంతో కదిరి ప్రాంతంలో రహదారులు పూర్తి చేసి ఇక్కడ పండిన పంటలనువేరేరాష్ట్రాలకు ఎగుమతి చేసుకోవడానికి వ్యాపారాలు చేసుకోవడానికి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఈ రహదారులు ఎంతో ఉపయోగపడతాయన్నారు కదిరిప్రాంతంలో బంగారు గనుల కోసం కేంద్ర ప్రభుత్వం సర్వే చేపడుతుందని దీనివల్ల హిందూపురం పార్లమెంట్ పరిధికి మరిన్ని అదనపు నిధులు కేటాయింపులు జరుగుతాయని ఈ నిధుల ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి కూడా జరుగుతుందని ఆయన తెలిపారు అమరావతి రాజధాని అభివృద్ధికి రూ.1128.91 కోట్లు




ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లుఏపీ రహదారులు,వంతెనల పునర్ నిర్మాణం కోసం 350 కోట్లు, ఏపీ గ్రామీణ రహదారి ప్రాజెక్టులకు రూ.500.09 కోట్లు కేటాయి ంచారు. ఏపీ పట్టణ త్రాగునీరు మురుగునీరు నిర్వహణకు రూ. 800 కోట్లు బడ్జెట్లో నిధులు కేటాయింపు విద్య వైద్యం కోసం అధిక నిధులు కేటాయించడం శుభపరిణామం అన్నారు. బెంగళూరు టు హైదరాబాదు హైదరాబాదు టు చెన్నై కారిడార్ ఏర్పాటుకు కేంద్రం నిధులు కేటాయింపు ఏపీ అభివృద్ధికి ఇది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి నందిశెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న భక్తులను ఆదుకునే ఆపద్బాంధవుడు..

▪ కొలిచే వారికి కొంగు బంగారంగా ▪ గొప్ప మహిమాన్వితుడు బొబ్బిలి కుంట అంజన్న ▪ మతసామ రస్యానికి అంజన్న జాతర చిహ్నం ▪ పూర్వం ఆ గ్రామంలో కరువు విలయతాండవం
▪ నేడే ఆపిలేపల్లిలో అంజన్న బ్రహ్మ రథోత్సవం ▪ అహంకారంతో నడిచే వారికి నడ్డి విరిచేలా బుద్ధి చెప్పే మా శక్తివంతుడు ▪ విశేషంగా ఈ జాతరకు తరలివస్తున్న భక్తులు



**కుందుర్పి, ఫిబ్రవరి 1, మనం న్యూస్ ;** ఆపదలో ఉన్న భక్తాధులను ఆ స్వామి వారిని శరణ, శరణు అని భక్తిశ్రద్ధలతో నియమ నిస్టితో శ్రీ బొబ్బిలికుంట అంజన్న స్వామి వారిని కోరితే అపదలో వున్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు లా అంజన్న చల్లగా రక్షించేలా కాపాడుతాడు అనడంలో అతిశక్తి లేదు. అనంతపురం జిల్లాకు 87 కిలోమీటర్ల దూరంలో కళ్యాణదుర్గం తాలూకాలోని కుందుర్పి మండలంలోని ఆపిలేపల్లి గ్రామ ంలో శ్రీ బొబ్బలకుంట ఆంజనేయ స్వామి సుందరమైన ఆలయం వెలసినది. ఆలయం గర్భగుడి రెండు ప్రాకారాలతో రాతి కట్టడాలుతో దేవాలయం వెలిసింది. అంజన్న కొలువుదీరేలా దక్షిణ దిశగా ముఖ ద్వారంతో వెలిశాడు. ఈ ఆలయం విశాలమైన ప్రహరి గోడల మధ్యన గ్రామ చివరన ప్రశాంతమైన వాతావరణంలో వెలిసింది. బొబ్బిలికుంటఅంజన్న గొప్ప మహిమాన్వితుడుగా వెరిజల్లుతున్నాడు. స్వామివారిని భక్తులు శనివారం, సోమవారం, భక్తిశ్రద్ధలతో నియమ నిస్టితో పూజిస్తే కొలిచినచో భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ఆయన విరజల్లుతున్నాడు. అంతేకా కుండా అంజనీ పుత్రుడును దూర ప్రాంతాలకు ప్రయాణించే వారికిరామబంటుడై ఉండి ఆపద్బాంధువుడిగా నిలుస్తాడు. ఆపదలోఉన్నతనభక్తులను స్వామివారు నన్ను రక్షించాలని తనకు నీవే దిక్కు అని శరణు కోరితే అలాంటి వారికి తప్పకుండా ఆదుకునే అనాధ రక్షకుడు ఆపద్బాంధవుడు ప్రసన్న పుత్రుడు, పవని పుత్రుడు, బొబ్బిలి కుంట అంజన్న. అహంకారంతో నడిచేవారికి నడ్డి విరిచేలా తగినరీతిలో బుద్ధి చెప్పే మహాశక్తివంతుడు, బలవంతుడు, హనుమంతుడు , అంజనీ పుత్రుడు. ఈ ఆలయం ఎదట ధ్వజస్తంభం వెలసినది. భక్తులు కోరిన కోర్కెల తీర్చే దేవుడిగా అంజన్న పేరుగాంచాడు. ఈ జాతర శాంతి యుతంగా పేరు ఉన్న ఆపిలేపల్లి మండలంలోనే పేరుగాంచినది. ఈ జాతర జనవరి 31 నుంచి ఫిబ్రవరి 3 వరకు నాలుగు రోజులపాటు కోనసాగుతుంది. ఈ జాతరకు అధిక సంఖ్యలో భక్తాలు తరలివచ్చి మొక్కలు తీర్చుకుంటారు. ప్రతి ఏటా మాఘ మాసంలో చల్లదనంను ఇచ్చే నిండు పౌర్ణమి నాడు అర్ధరాత్రి సమయంలో వెన్నెల వెలుగుల్లో ఎటుచూసిన వేలాది మంది భక్తజనం మధ్యన వేద పండితుల మంత్రోచ్చరణ నడుమ అంజన్న రథోత్సవం అత్యంత వైభవపేతంగా భక్తుల దూళోత్సవం కార్యక్రమం చేపట్టుతారు. ఈ జాతర పశ్చమ రోజులు ముందు నుంచే గ్రామ నడిబొడ్డన ఉన్న ఓబుల దేవాలయం నుండి పల్లకిలో సుందరంగా అలంకరించిన అంజన్న విష్ణుమూర్తి దేవస్థానం వరకు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆన వాయితీగా వస్తోంది. సంతానం లేని దంపతులకు ఆ స్వామివారి పళ్ళు ,పూజలు సమర్పించే మొక్కలు కడితే సంతాన ప్రాప్తి కలుగుతుందని గ్రామస్తులు భక్తులు గట్టి నమ్మకం కలదు. మొక్కులతో రథము ముందు చిన్నారులతో పొర్ల దండాలు పెట్టించి భక్తి భావాన్ని చాటుకుంటారు. ఇలా క్రమం తప్పకుండా గ్రామం నుంచే కాక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు ఆ గ్రామస్తులు సైతం ఈ జాతర మహోత్సవాలును తప్పకుండా ఇక్కడికి తిలకించడానికి విచ్చేస్తారు. ఈ జాతర మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. హిందూ ,ముస్లింలు ఇరువురు కలిసి ఐక్యంగా జాతర నిర్వహించుకొంటారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నా అనంతరం స్వామి వారు వెళుతారు. అంజన్న స్వామి వారి ప్రాసస్యం లోకి వెళితే ఆ గ్రామ పెద్దలు తెలిపిన సమాచారం మేరకు ఇలా. పూర్వం ఆనాడు అపిలే పల్లెలో కరువు గ్రామంలో విళయతాండం చేసినప్పుడు. ఆ గ్రామస్తులు మన్ను ఏదో మట్టి కత్తాలి మట్టలు చెక్కని తిని జాతర నిర్వహించినట్టు పూర్వ గ్రామ పెద్దలు వచ్చే కథనం. ఈ బ్రహ్మ రథోత్సవం ప్రతి ఇంటి నుండి ఒకరు ఉపవాస దీక్షలు చేపట్టి ఆ రాత్రి రధాన్ని లాగిన అనంతరం భక్తులు దీక్షలను విరమిస్తారు. అందుకే ఆ గ్రామంలో హనుమంతు, ఆంజనేయ ,రామాంజనేయ, అంజనమ్మ ,బొమ్మలింగ, ఓబులేసు, తదితర నామాల గల పేర్లు కలవారే అధికంగా గ్రామంలో ఉండటం విశేషం. ఓబులేసు, దుర్గమ్మ ,తిమ్మప్ప, కుందుర్పమ్మ ,రామ దేవాలయం, విష్ణువును పూజిస్తారు. అంజన్న స్వామి ఆలయాన్ని నిర్మించాలని నిర్ణయించి బొబ్బిలి కుంట నుంచి అతి రాతి పెద్ద బండను ఆయగాళ్లు మంచి వాళ్ళ చేతులతో తీసుకొచ్చి, ఆ గ్రామం దాటాక వారు సేదు తీరడానికి రాతిబండను ఆలయం ప్రస్తుతం ఉన్న చోటు నిలిపారు. అనంతరం రాతి బండను నిలువుగా ఉంచి చేతులతో తీసుకుపోవడానికి వారు ప్రయత్నించారు. రాతిబండ భూమిలోనికి దిగబడి పోయిందని తెలిపారు. దీంతో అక్కడే అంజన్న స్వామి వారిని ప్రతిష్టించి ఆలయం నిర్మించినట్టు పూర్వీకుల కథనం ద్వారా సమాచారం తెలిసింది. అపిలేపల్లి గ్రామ రథోత్సవం ఒక ప్రత్యేక విశిష్టత ఉంది. ఈ జాతర ముస్లింలు హిందువులు ఐక్యంగా ఉపవాస దీక్షలతో స్వామివారిని పూలమాలలు వేసి ఘనంగా పూజించి కొలుస్తారు. రథోత్సవాన్ని గోవింద నామస్మరణంతో జై చిరంజీవ, అంజనీ పుత్రుడు, పవనీపుత్రుడా,మారుతీ, ప్రసన్నాంజనేయ ,వాయిసేన తదితర నామస్మరణలతో భక్తులు రథోత్సవాన్ని లాగి భక్తి భావాన్ని చాటుకుంటారు. అన్ని కులాల వారు కులమతాలకు అతీతంగా రాజకీయాల అతితంగా కలిసి ఐక్యంగా జాతర నిర్వహిస్తారు. ఈ బ్రహ్మరథంగా రథోత్సవాన్ని పూలు తీరని రంగురంగుల పూలతో విద్యుత్తు రంగుల రంగుల దీపాలతో సర్వాంగ సుందరంగా పచ్చటి తోరణాలతోముస్తాబుచేస్తారు. ఆంజనేయ, ప్రసన్నాంజ



నేయ ,గోవింద నామ స్మరణలతో బ్రహ్మరథోత్సవం స్థానిక బస్టాండ్ ప్రాంగణం గ్రామ చివరన ఆలయం వరకుప్రధానరహదారి గుండా లాగి తిరిగి యతాస్థానానికి మంగళ వాయిద్యాలనడమ చేరుస్తారు. అంజన్న జాతర వేడుకలను తిలకించడానికి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రాల ,నుంచి కాక తెలంగాణ, రాష్ట్రాల నుంచి విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులు అవుతారని ఆలయ కమిటీ ,నిర్వాహకులు, ధర్మకర్త, గ్రామ సర్పంచ్, తదితరులు పేర్కొన్నారు.

## పోస్ట్ ఆఫీస్ ద్వారా పిల్లలకు ఆధార్ సేవలు అందించబడును

### సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలకు విజ్ఞప్తి



**తనకల్లుఫిబ్రవరి 1,(మనం న్యూస్):** తనకల్లు మండలం ఈనెల ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 04వతారీఖు వరకు కస్తూరి బాయ్ స్కూల్ లో మరియు 5వ తారీఖునుంచి 7వ తేదీ వరకు సిజి ప్రాజెక్టు గురుకుల పాఠశాల యందు మరియు 9 నుంచి 11వ తేదీ వరకూ నల్లచెరువు కస్తూరి బాయ్ స్కూలు నందు ఆధార్ క్యాంపులు నిర్వహించబడును. ఇందులో తగిన రుసుము చెల్లించి బయోమెట్రిక్ అప్ డేట్స్, డెమోగ్రాఫిక్ అప్డేట్స్ ,నేమ్ చేంజ్ మరియు జనన ధ్రువీకరణ అప్డేట్స్ వివిధ ఆధార్ సేవలు అందించబడును కావున తనకల్లు మండల పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని హిందూపూర్ సూపర్డెంట్ రెడ్డి భాష,పోస్టల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ ఆధార్ సేవలు అందించడం జరుగుతుందని కావున తప్పకుండా ఈ అవకాశం వినియోగించుకోవాలనితెలియ చేశారు.

## వైసిపి నాయకులు మతిస్థిమితం కోల్పోయినట్లుంది

### ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును విమర్శించే స్థాయి మీకు ఉందా

**గుడిబండ ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** గుడిబండ మండలశీ కరికెర గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు మతిస్థిమితం కోల్పోయినట్లు ఉంది. ప్రెస్ మీట్ పెట్టి .మన ప్రియతమ నాయకులు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పైన తెలుగుదేశం పార్టీ పైన అభివృద్ధి జరగలేదని అభివృద్ధి కుంటుపడుతుందని. తక్కువ మెజార్టీతో గెలిచావని నానా మాట్లాడి. తెలుగుదేశం పార్టీపై విమర్శలు కుప్పిచ్చుడం సరికాదని హెచ్చరిస్తూ. అభివృద్ధికి సహకరించాలని మీ ప్రభుత్వ హయాంలో ఎన్నో అవరోధాలు జరిగాయి ఎఫ్ బి షాపులో అనేక అక్రమాలు జరిగాయి ఎన్నిసార్లు మొత్తుకున్న స్పందించలేదు అటువంటివారు ఈరోజు మీడియో ముందుకు వచ్చి మాట్లాడడం సరికాదని హెచ్చరిస్తూ. నీటి సౌకర్యం లో మీ వైయస్సార్సీపి సర్పంచ్ అధికారంలో ఉన్నా గాని మన ప్రభుత్వాన్నిధి తప్పులేదని మీరే అక్రమంగా బిల్లులు డ్రా చేసి వీధిలైట్లు, నీటి నిర్వహణ సక్రమంగా లేదు. మరియు హంద్రీనీవా జలాల విషయంలో ఫ్రీ ట్రాయల్ గా వచ్చినయా గాని పూర్తిగా మడకశిర నుంచి అమరాపురం వరకు మీ ప్రభుత్వ హయాంలో కాలువలు సరిగా తీయా నందున పూడుకతో ఉన్నందున నీళ్లు రాలేకపోయాయని తాత్కాలికంగా నిలబెట్టడం జరిగింది. ఇప్పటివరకు గుడిబండ నుండి ఆగలి వరకు కాలువలు మీ ప్రభుత్వంలో ఏమైనా త్రవ్వించి ఉంటే నీళ్లు అడిగాడానికి మీకు అర్హత ఉండేది ఆ అర్హత మీకు లేదు ప్రతి ఒక్క విషయంలోనూ మా ప్రభుత్వం ముందు ఉంటుందని తెలుపుతూ. గతంలో కే జీ బీ వీ పాఠశాల, అంగన్వాడి హెల్పర్ల విషయంలో రెండు నుండి మూడు లక్షల వరకు వసూలుచేసిఉద్యోగాలుఇచ్చి ఇచ్చినారు. ఇప్పటి



వరకు కూడా వారూ బాధపడుతూ. మొన్న మీపై విమర్శలు చేసినారు అవి పట్టించుకోకుండా మాపై బురద జల్లడం మా ఎమ్మెల్యేలు విమర్శించడం నీకు తగదు బోరప్ప. ఎఫ్ బి షాప్ విషయంలో నీ ఆధ్వర్యంలో పంచాయతీలో ప్రజా పంపిణీ వ్యవస్థ జరుగుతుండేది అప్పుడు నీవు ఏ విధంగా పంపిణీ చేశావో నీ ఆత్మ విమర్శలు చేసుకో అంతేగాని మా ఎమ్మెల్యే మా ఎమ్మెల్సీ పై బురద చల్లడం మానుకోకుంటే దీనికి ప్రతిఘటించవలసిస్తుందని తెలుపుచున్నాము .ఈ కార్యక్రమంలో పంచాయతీ తెలుగుదేశం నాయకులు రవిశంకర్ . కరియన్నా. దాసరపల్లి నాగరాజ్. యు చంద్రప్ప ఎక్స్ సర్పంచ్ తిప్పేస్వామి బుతి ఇంచార్జ్ నారాయణప్ప రమేష

## తోట ఓబులేష్ ప్రమాణస్వీకారం మహోత్సవం


**సింగనమల ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** అనంతపురంజిల్లా,సింగనమల నియోజకవర్గం కాపునాడు కమిటీ నియోజకవర్గ అధ్యక్షులను మరియు మండల అధ్యక్షులను రాయలసీమ జోన్ 5 కమిటీ అధ్యక్షులు పూల పాండురంగయ్య అనంతపురం జిల్లా అధ్యక్షులు రాపా ధనుంజయ ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. సింగనమల నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులుగా తోట ఓబులేసు ని నియమించడం జరిగింది. అలాగే వీరందరీ సమక్షంలో నియోజకవర్గ మండల అధ్యక్షులును గార్లదిన్నె మండల అధ్యక్షులుగా కావేటి గణేష్ ని ఎల్లనూరు మండల అధ్యక్షులుగా డిష్ రామ్మోహన్ ని పుట్లూరు మండల అధ్యక్షులుగా రవి సుధాకర్ ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధర్మవరం మహేష్ రాయల్ పద్మరాజు, శ్రీరాములు, మురళి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా సింగనమల నియోజకవర్గ వ్యాప్తంగా కాపు నాయకులు చంద్రమోహన్ , రామాంజనేయులు పూల గోవిందరాజులు ,శంకర్ నారాయణ , సత్యనారాయణ విజయభాస్కర్ , వెంకటనారాయణ ధనుంజయ , ప్రవీణ్ కుమార్ హరీష్ కుమార్ ఓబులపతి , గణేష్ జయరాం రామ్మోహన్ , హరికృష్ణ పురుషోత్తం , జై చంద్ర వెంకటరమణ రవి ,సుధాకర్ గురుస్వామి , సూర్య ప్రకాష్ , రాము , నాగార్జున లోకేష్ , నాగ శేషమ్మ , ప్రసన్న , సురేష్ , శ్రీనివాసులు రవిశంకర్ ,



కిరణ్ కుమార్ అనిత , వినయ్ శ్రీరాములు , శేఖర్ , సింగనమల కాపు కులస్తులు తదితరులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ఘనంగా భూమానందశ్రమంలో మాఘమాస పౌర్ణమి వేడుకలు

**- భక్తులకు వస్త్ర అన్నదానం - ఆశ్రమం ఫౌండర్ శుభవాస్తు పండిత్ ధనుంజయ స్వామి**



**మడకశిర, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** మడకశిర పట్టణ సమీపంలోని, పెనుకొండ రోడ్డులో గల భూమానందశ్రమంలో ఆదివారం మాఘమాస పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆశ్రమం పౌండర్,ప్రముఖ శుభ వాస్తు పండిత్ చందకచర్ల ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఆశ్రమంలోరాత్రి గురు పూజోత్సవంఅనంతరంరాత్రి భజనభక్తులచేభక్తిపాటలతో రాత్రంతా భజన కార్యక్రమంనిర్వహించారు. అనంతరం భక్తులకు వస్త్ర దానం, అన్నదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు, స్వామీజీ శిష్యులు, భజన భక్త బృందం, ఈ ప్రాంత వాసులే కాక ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మరథోత్సవం

**- ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్‌కు ఘన సన్మానం**





**అమరాపురం, ఫిబ్రవరి 1,మనంన్యూస్:**చళ్ళకెర తాలూకు, పరుశరాం పురం ఓబళి కోటే ఓబుళాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మరథోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. అనంతరం స్వామి వారి ఉత్సవమూర్తిని రథశీ లో కూర్చుండ బెట్టి మహా మంగళ హారతినిచ్చి రథం లాగారు. గ్రామంలో వెలసిన దీనిలో భాగంగా అమరాపురం నకు చెందిన ప్రముఖ ఆగమ ప్రవీణులు స్వర్గీయ శ్రీ నరసింహాబట్టర్ కుమారులు హరీష్ భట్టర్ రథోత్సవా న్నిఘనంగా నిర్వహిచేశీదుకుకృషిచేసిననరసింహభట్టర్‌వారిని గుర్తు చేసుకుంటూ వారి కుమారులైన హరీష్ భట్టర్ ను ఆలయ కమిటీ నిర్వాహకులు గ్రామస్తులు కలసి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. కృతజ్ఞతలు తెలియజేసారు.

# భక్తి శ్రద్దలతో మద్దనకుంటలో శ్రీ మైలారలింగేశ్వర దోణి సేవా పూజ



**అమరాపురం, ఫిబ్రవరి 01, మనంన్యూస్:** అమరాపురం మండలం, పంచాయతీ కేంద్రమైన మద్దన కుంట గ్రామంలో వెలసిన శ్రీ మైలారలింగేశ్వర స్వామికి మాఘ మాసం పౌర్ణమి సందర్బంగా దోణి సేవా పూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి, మహా మంగళ హారతినిచ్చి తీర్థ ప్రసాదం వితరణ చేసారు. దోణి సేవలో భాగంగా పంచామృతం, వివిధ రకాల పండ్లను నైవేద్యంగా పలారంగా పెట్టిన వాటిని గొరవయ్యలునాట్యం చేస్తూ పలారంను భుజంచడం ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ భక్త కనకదాసు సంఘం నిర్వాహకులు, కురుబ సంఘ సభ్యులు, కురుబ సోదర సోదరి మణులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## కుర్చీలాట పుస్తక పోస్టర్ ఆవిష్కరణ



**అనంతపురం, ఫిబ్రవరి 1 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా అనంత నగరానికి చెందిన విజయ సింహ రచించిన కుర్చీలాట పుస్తక పోస్టర్ ను ఏఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్ల శ్రీనివాసులుమాట్లాడుతూ కుర్చీలాట పుస్తకం యువతకు ఆదర్శంగా వుండేలా రచయిత విజయ సింహ రాశారన్నారు. అలాగే యువత పుస్తక పఠనం ను అలవరుచుకోవాలి అని అన్నారు.ఉమాదేవి, శ్రీలత, జయ, పాల్గొన్నారు.

# కేసును చేదించి...ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు

**డి. హీరేహాల్ ఫిబ్రవరి 1 మనం న్యూస్ :** ఉపేంద్ర రెడ్డి కేసును చేధించి ముద్దాయిలను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన మేరకు వివరాలు ఇలా మండలం లోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన కరూరు దొడ్డప్ప, శకుంతలమ్మ లకు ఏకైక కుమారుడు అయిన కుపేంద్ర రెడ్డి (మృతుడు)వయస్సు 32సం,ఒక కూతురు సంతానం కలదు.అయితే కుపేందర్ రెడ్డి 2016 సంవత్సరం లో తన సమీప బంధువైన కరూరు బసవరాజుతో పొలం గట్టు విషయంలో బసవరాజు ను ఇనుపరాడుతో కొట్టి చంపగా, కుపేంద్ర రెడ్డి పైన హత్య కేసు నమోదు చేయగా సుమారు 6 సం.,లు జైలు శిక్ష అనుభవించి, ఇటీవల సుమారు 8 నెలల క్రితం విడుదల అయినాడు. కుపేందర్ రెడ్డిని జైలు నుండి విడుదల కోసం అతని తల్లిదండ్రులు అప్పులు చేసామని కుపేందర్ రెడ్డి తో చెబుతూ ఉండేవారు. కుపేందర్ రెడ్డి జైలు నుండి విడుదల




అయినప్పటి నుండి అతని ప్రవర్తనలో ఎటువంటి మార్పులు లేకుండా,నిత్యం తాగుడుకు బానిసై, తల్లిదండ్రులతోనూ, అతని చిన్నాన్న దేగరాజుతోను మరియు ఊర్లో వారితో గొడవపడుతూ ఉండేవాడు,కుపేందర్ రెడ్డి(మృతుడు )తాగుడుకు డబ్బులు కావాలని తన తల్లిదండ్రులతో మరియు అతని చిన్నాన్న దేగరాజుతోను తరచుగా గొడవ పడుతుండేవాడని, అతని తండ్రి దొడ్డప్పతో కుపేందర్ రెడ్డి 29 జనవరి 2026 వ తేదీన ఉదయంఒకసారి,రాత్రిమరొకసారి గొడవపడడం తో మృతుని వేధింపులు భరించలేక అతని తండ్రి దొడ్డప్ప మరియు అతని తమ్ముడు దేగరాజు కలిసి "వీడు బ్రతికి ఉంటే మనల్ని బతకనీడు అని ఏదో ఒకరోజు మనల్ని చంపుతాడు. వీన్ని చంపడమే మేలు" అని ఇరువురు మాట్లాడి కట్టెలు తీసుకొని 29 జనవరి 2026న రాత్రి సమయంలో ఇంటి బయట ఉన్న కుపేందర్ రెడ్డి తల మీద కొట్టడంతో కుపేందర్ రెడ్డి అక్కడికక్కడే చనిపోయినాడు.దీంతో మృతుడి తల్లి శకుంతలమ్మ ఇచ్చిన పిర్యాదు మేరకు 30.01.20262 సీఆర్.నెం.02/2026 2 యు /ఎస్ 1033 (5) బిఎన్ఎస్ యాక్ట్ కేసు నమోదు చేసి విచారణ చేయడం జరిగిందన్నారు.విచారణలో నేడు అనగా 01 ఫిబ్రవరి 2026 నాడు మధ్యాహ్నం సోమలాపురం బస్ స్టాప్ వద్ద కుపేందర్ రెడ్డి ని హత్య చేసిన కుపేందర్ రెడ్డి తండ్రి దొడ్డప్ప మరియు అతని చిన్నాన్న దేగరాజు లను రాయదుర్గం రూరల్ సిఐ మరియు డి. హిరేహాల్ ఎస్సై మరియు సిబ్బంది సహాయంతో అరెస్టు చేసినట్టు తెలిపారు.

# అంబటి దిష్టిబొమ్మ దగ్ధం

**అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



**గార్లదిన్నె ఫిబ్రవరి 1 మనంన్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు పై వ్యక్తిగత దూషణలు చేసిన వైసీపీ నేత అంబటి రాంబాబు బేషరతుగా క్షమాపణ చెప్పాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ శ్రేణులుతో కలిసి, అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబటి రాంబాబు డౌన్ డౌన్ అని నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ వైసీపీ నాయకులు అధికారం కోల్పోయినప్పటి నుండి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, రాష్ట్రంలో గొడవలు జరిగేందుకు అశ్లీల, అసభ్య వ్యాఖ్యలతో కూటమి ప్రభుత్వం మీద చేస్తున్న కుట్రలును ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. దేశంలోనే కాదు, ప్రపంచ స్థాయిలో పేరొందిన ముఖ్యమంత్రి చంద్రబాబు పై అంబటి రాంబాబు మాట్లాడిన పదజాలం చూసి, రాష్ట్ర మహిళలు వైసీపీ పార్టీనిఛీ గొట్టుతున్నా, వైసీపీ నేతలు కు సిగ్గులేదని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుపై చేసిన వ్యాఖ్యలుపైఅంబటి రాంబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గార్లదిన్నె మండల కన్వీనర్ మండల కన్వీనర్ పాండు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి తెలుగుదేశం పార్టీక్లస్టర్,బూత్,యూనిట్ ఇంచార్జీలు, నాయ కులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంగరంగా వైభవంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవం



**అమరాపురం, ఫిబ్రవరి 01,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో వెలసిన ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మ రథోత్సవం ను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఉదయం స్వామి వారికి పంచామృతభిషేకం వివిధ అభిషేకములు జరిపి, ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు. వివిధ హోమాలు జరిపి మధ్యాహ్నం స్వామి వారి ఉత్సవ మూర్తిని మేళాతాళాతో రథోత్సవంలో కూర్చుండబెట్టి భారీ జనం మధ్య రథం లాగి భక్తులు తమ మొక్కు బడిని తీర్చుకున్నారు. ఆర్య వైశ్య సంఘం, దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేపట్టారు. స్వామి వారి రథోత్సవంలో భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మడకశిర అర్బన్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం, స్థానిక ఎస్ఐ ఎస్. వలీబాషా ఆధ్వర్యంలో తమ పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం కార్యవర్గ సభ్యులు వైశ్య సోదరసోదరి మణులు, యువకులు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

